జమీన్ రైతు

Regd. No. H NL 11
సంపుటి ... సంచిక ... 11
స్థాపితం 1930
15-3-1987
ఆదివారం
2 పేజీలు 50 పైసలు

జిల్లా, మండల ప్రజాపరిషత్తుల ఎన్నికల ఫలితాల ప్రత్యేకానుబంధం

జిల్లా ప్రజా పరిషత్తు ఛైర్మన్ పదవి 68వేల తేడాతో

నారసింహారెడ్డికే దక్కింది!

నెల్లూరు జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థి శ్రీ ... నారసింహారెడ్డి 68,726 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. ఆయనకు 4 లక్షల 74 వేల 687 ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ... కోదండ



చైర్మన్ నారసింహారెడ్డి

రామరెడ్డి 4 లక్షల 5 వేల 961 ఓట్లు మాత్రం పొందగలిగారు.

జిల్లాలోని మొత్తం 46 మండలాలలో 30 మండలాల్లో ఓటర్లు దేశం నారసింహారెడ్డికే ... వేశారు. 16 మండలాలలో మాత్రం కాంగ్రెస్ పార్టీని ఆదరించారు. కాంగ్రెస్ గెల్చిన 14 మండలాల్లోనూ, స్వతంత్రులు గెల్చిన రెండు మండలాల్లో కూడా జిల్లా ప్రజాపరిషత్ ఓట్లు కాంగ్రెస్‌కే ఎక్కువగా వచ్చాయి. సి.పి.యం. మండలాల ... విషయంలో కూడా తె. దే. మెజారిటీ సాధించగల్గింది.

మండలాలకు సంబంధించి తెలుగుదేశం పార్టీ 28, కాంగ్రెస్ 14, సి.పి.ఎం. 2, స్వతంత్రులు 2 స్థానాలు గెల్చుకున్నారు. గూడూరు డివిజన్ మొత్తం ... నాయుడుపేట తప్ప తెలుగుదేశానికే ... ఈ డివిజన్‌లోని అన్ని మండలాలకూ ... ఇందులో సి.పి.ఎం. గెలుపు ... పాటు ఆ పార్టీ ... గెల్చింది. వెంకటాచలం, ముత్తుకూరు మండలాల ఓట్ల లెక్కింపు చివరివరకు ఉత్కంఠను కల్గించింది. వెంకటాచలం విషయంలో రెండు రీకౌంట్ల తర్వాత 30 ఓట్లతో దేశం ... లాటరీలో ... బయటపడింది.

మండలాలవారీ ఫలితాలివి.

వరికుంటపాడు

మొత్తం ఓట్లు	22403
పోలైన ఓట్లు	12107
ఎస్. ... (తె. దే.)	8172
వై. సరోజనమ్మ (కాం)	2051
కె. రమణమ్మ (బి.జె.పి.)	2478

దుత్తలూరు

మొత్తం ఓట్లు	19767
పోలైన ఓట్లు	11881
పోలైన ఓట్లు	18078
ఎం. వి. రామిరెడ్డి (కాం)	9649
వి. ...రెడ్డి (తె. దే.)	7814

కొండాపురం

మొత్తం ఓట్లు	28886
పోలైన ఓట్లు	18120
కె. ... (స్వ)	9076
పి. నారాయణమ్మ (తెదే)	7248
ఎ. ...	309

మండలాలు - తెలుగుదేశం: 28, కాంగ్రెస్: 14

... తను పుట్టిన ... మెజారిటీలు ... విన్నంత ... ఆశ్చర్యకరమైన విషయం - వెంకటగిరి, ... కాంగ్రెస్ ఓటమి.

ఆత్మకూరు తాలూకాలో ఒక్క అనంతసాగరం మాత్రం కాంగ్రెస్‌కు దక్కింది. ... ఓట్ల ఫలితంగా ... ఆత్మకూరు తెలుగుదేశం వశమైనాయి. ఉదయగిరి, మర్రిపాడు కాంగ్రెస్ దక్కించుకుంటే సీతారామపురం, వరికుంటపాడు, దుత్తలూరు దేశం స్వాధీనమైనాయి.

నెల్లూరు తాలూకాలో రూరల్ మండ...

సీతారామపురం

మొత్తం ఓట్లు	14767
పోలైన ఓట్లు	9803
కె. వెంకటసుబ్బమ్మ (తె.దే)	5447
బి. ... (కాం):	4070

ఉదయగిరి

మొత్తం ఓట్లు	20722
పోలైన ఓట్లు	12902
షేక్ ... (కాం):	5534
ఎ. ... (తె. దే):	4175
ఎం. వెంకటరెడ్డి (బి జె పి):	2673
స్వతంత్రులు:	73

కంభం అనసూయమ్మ (తె. దే)	8557
కె. రాజ్యలక్ష్మి (కాం):	3023

మర్రిపాడు

మొత్తం ఓట్లు	26086
పోలైన ఓట్లు	18091
ఎం. వి. ...రెడ్డి (కాం):	9754
ఎం. రామయ్య (తె దే):	7843

వింజమూరు

మొత్తం ఓట్లు	22151
పోలైన ఓట్లు	14994
జి. బాలకృష్ణారెడ్డి (కాం)	8377
పి. వి. ...రెడ్డి (తె.దే)	6637

కలిగిరి

మొత్తం ఓట్లు	25691

కావలి

మొత్తం ఓట్లు	34394
పోలైన ఓట్లు	25060
ఎ. రామప్రసాద్ (తెదే)	13703
బి. మల్లయ్య (కాం)	10255
స్వతంత్రులు	372

జలదంకి

మొత్తం ఓట్లు	28668
పోలైన ఓట్లు	21043
వి. ...చంద్రారెడ్డి (కాం):	10299
డి. దశరథరామిరెడ్డి (తె దే)	10000
స్వతంత్రులు:	147

—కొరవ 3వ పేజీలో

(మొదటిపేజీ కొరవ)

బోగోలు

మొత్తం ఓట్లు 30944
పోలైన ఓట్లు 19961
[illegible] (సి. పి. ఐ.): 9821
[illegible] గోపాలరెడ్డి (కాం): 6839
[illegible]మూర్తి (కాం) 1709
స్వతంత్రులు: 644

కోవూరు

మొత్తం ఓట్లు 42264
పోలైన ఓట్లు 35000
[illegible] (తె. దే) 14294
[illegible] (కాం) 8754
[illegible] (బి జె పి) 3812
కె. చంద్రమోహన్‌రెడ్డి (సి పి ఐ) 2696
స్వతంత్రులు: 98

కొడవలూరు

మొత్తం ఓట్లు 32422
పోలైన ఓట్లు 21648
[illegible] రంగారెడ్డి (తె. దే) 13320
[illegible] (కాం) 7300
స్వతంత్రులు 148

విడవలూరు

మొత్తం ఓట్లు 30168
పోలైన ఓట్లు 18864
[illegible] కృష్ణారెడ్డి (తె. దే): 12681
ఎం. [illegible] (కాం) 5829
[illegible] (సి పి ఐ) 1170
స్వతంత్రులు: 1289

దగదర్తి

మొత్తం ఓట్లు 25119
పోలైన ఓట్లు 17891
డి. [illegible] (కాం): 9217
డి. [illegible] (తె దే): 8036

అల్లూరు

మొత్తం ఓట్లు 35091
పోలైన ఓట్లు 21751
కె. వెంకటరత్నం (తె. దే) 10920
ఎ. సుబ్రహ్మణ్యం (కాం): 9010
స్వతంత్రులు: 957

బుచ్చిరెడ్డిపాళెం

మొత్తం ఓట్లు 40911
పోలైన ఓట్లు 28868
మేనకూరు రాధాకృష్ణారెడ్డి (కాం) 14,562
టి. వెంకురెడ్డి (సి పి యం) 12,567
స్వతంత్రులు 229

సంగం

మొత్తం ఓట్లు 27447
పోలైన ఓట్లు 19442
ఐ. వి. కృష్ణారెడ్డి (స్వ) 6622
[illegible] గోపాలరెడ్డి (కాం): 5983
పి. [illegible]వెంకురెడ్డి (తె. దే): 5019

ఆత్మకూరు

ఎ. ఎ. కృష్ణారెడ్డి (తె. దే): 9824
[illegible] యానాదిరెడ్డి (కాం): 7456
సి. హెచ్. వెంకటరమణయ్య (తె దే) 6496
మొత్తం ఓట్లు 35005
పోలైన ఓట్లు 24776

అనాసముద్రంపేట

మొత్తం ఓట్లు 21761
పోలైన ఓట్లు 13888
కె. [illegible] (తెదే) 8702
జి. వెంకటేశ్వర్లు (కాం) 5201

అనంతసాగరం

మొత్తం ఓట్లు 28294
పోలైన ఓట్లు 18836
ఎల్. వెంకటరాజు (కాం) 7516
కె. పిచ్చయ్య (తెదే) 5264
జి. సుబ్బరాయుడు (బిజెపి) 5246

ఇందుకూరుపేట

మొత్తం ఓట్లు 35265
పోలైన ఓట్లు 26668
బి. రామచంద్రారెడ్డి (కాం.): 14816
టి. రామానుజులరెడ్డి (తె.దే.): 9985
పి. వేదాచలం (సి పి.ఐ): 1365

తోటపల్లిగూడూరు

మొత్తం ఓట్లు 30415
పోలైన ఓట్లు 21199
జి. గోవిందు (తె దే) 9810
జి. భాస్కరయ్య (కాం) 6721
కె. శ్రీనివాసులు (బి జె పి) 3501

నెల్లూరు రూరల్

మొత్తం ఓట్లు 45784
పోలైన ఓట్లు 32005
బి. రమణయ్య (సి పి.ఎం.): 10310
పి. వి. కృష్ణారెడ్డి (కాం): 9694
పి. దశరథరామయ్య (సి పి.ఐ.) 7593
కె. శ్రీధరరెడ్డి (బి.జె పి): 2728
స్వతంత్రులు: 115

వెంకటాచలం

మొత్తం ఓట్లు 31673
పోలైన ఓట్లు 22665
కె. మీరయ్య (తె దే): 10832
వి. [illegible]మూర్తి (కాం): 10742

ముత్తుకూరు

మొత్తం ఓట్లు 31560
పోలైన ఓట్లు 24173
ఎ. వి. శశికృష్ణారెడ్డి (కాం) 11378
జి. రామచంద్రారెడ్డి (తెదే) 11129

పొదలకూరు

మొత్తం ఓట్లు 35646
పోలైన ఓట్లు 27101
[illegible] అంకయ్యగౌడ్ (కాం) 13,568
[illegible] రమణారెడ్డి (తె దే) 12760
స్వతంత్రులు 228

చేజర్ల

మొత్తం ఓట్లు 21621
పోలైన ఓట్లు 17470
కె. లక్ష్మయ్యనాయుడు (కాం) 9766
[illegible] రామనారాయణ (తెదే) 7182
స్వతంత్రులు 191

కలువాయి

మొత్తం ఓట్లు 27431
పోలైన ఓట్లు 20629
డి. గోపాల్‌రెడ్డి (కాం) 10240
వి. సి. ఎస్. రెడ్డి (తెదే) 9469
స్వతంత్రులు 318

రాపూరు

మొత్తం ఓట్లు 27692
పోలైన ఓట్లు 21212
పి. చంద్రశేఖరయ్య (తెదే) 11018
మేరిగ రామకృష్ణయ్య 9590

సైదాపురం

మొత్తం ఓట్లు 29391
పోలైన ఓట్లు 22136
వెంకటనరసింహప్రసాద్ (తె దే): 10988
ఎం. సిద్ధయ్య (కాం): 10328

గూడూరు

మొత్తం ఓట్లు 39456
పోలైన ఓట్లు 28809
సి. విజయమోహన్‌రెడ్డి (తెదే): 18935
టి. సిద్ధారెడ్డి (కాం) 9515
స్వతంత్రులు: 49

మనుబోలు

మొత్తం ఓట్లు 21580
పోలైన ఓట్లు 15502
ఎ. బాలచంద్రప్రతాప్ (తెదే) 7664
పి. కృష్ణయ్య (కాం) 7185
ఎం. [illegible]య్య (బిజెపి) 994

చిల్లకూరు

మొత్తం ఓట్లు 21636
పోలైన ఓట్లు 17559
వై. వెంకటసుబ్బయ్య (తెదే) 10614
జి. రమణయ్య (కాం) 6300
స్వతంత్రులు 202

వాకాడు

మొత్తం ఓట్లు 19761
పోలైన ఓట్లు 15559
నవ్వారెడ్డి శ్రీనివాసులురెడ్డి (తె. దే) 8417
కాటంరెడ్డి పిచ్చిరెడ్డి (కాం) 6696

కోట

మొత్తం ఓట్లు 26299
పోలైన ఓట్లు 19457
పి. సుబ్బరామయ్య (తె దే): 14387
ఎస్. మోహనరావు (కాం): 4348

చిట్టమూరు

మొత్తం ఓట్లు 23981
పోలైన ఓట్లు 19557
[illegible]నారాయణ (తెదే) 11688
[illegible]రెడ్డి (కాం) 7238

నాయుడుపేట

మొత్తం ఓట్లు 36689
పోలైన ఓట్లు 280[illegible]
[illegible] కృష్ణమూర్తి (కాం) 14986
యం. వి. [illegible]రెడ్డి (తె దే) 13113

పెళ్ళకూరు

మొత్తం ఓట్లు 21393
పోలైన ఓట్లు 16982
బి. రత్నయ్య (తె దే): 8668
ఎస్. కోటేశ్వరరావు (కాం): 7631
కె. కృష్ణయ్య (బి జె పి.) 1379

ఓజిలి

మొత్తం ఓట్లు 22327
పోలైన ఓట్లు 17427
పి. పెంచలయ్య (తె దే): 9463
పి. సుబ్బరాయుడు (కాం): 7537

సూళ్లూరుపేట

మొత్తం ఓట్లు 33290
పోలైన ఓట్లు 25490
వేనాటి మునిరెడ్డి (తె.దే): 12874
డి. వేణుగోపాలరెడ్డి (కాం): 10940

దొరవారి సత్రం

మొత్తం ఓట్లు 19822
పోలైన ఓట్లు 15255
జి. రత్నయ్య (తె. దే): 8453
ఎల్. వెంకటయ్య (కాం): 6218

తడ

మొత్తం ఓట్లు 23139
పోలైన ఓట్లు 17225
బి. సుందరయ్య (తె. దే): 9474
ఎ. గురుమూర్తి (కాం): 7075

వెంకటగిరి

మొత్తం ఓట్లు 39285
పోలైన ఓట్లు 27716
పి. సత్యనారాయణశెట్టి (తెదే) 14503
సి. శంకరరెడ్డి (కాం) 12430

బాలాయపల్లి

మొత్తం ఓట్లు 20964
పోలైన ఓట్లు 15949
యం. పెంచలయ్య (తె.దే) 9709
పి. సుబ్బయ్య (కాం) 5663

డక్కిలి

మొత్తం ఓట్లు 22487
పోలైన ఓట్లు 17752
కె. మురళీమోహన్ (తె దే) 8711
ఎం.ఎస్.వి. చలమయ్య (కాం) 8560

★

జమీన్‌రైతు

స్థాపకులు: నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంపాదకుడు: నెల్లూరు శ్రీరామమూర్తి

Regd. No. H. NL. 13
స్థాపితం: 1930
సంపుటి 58 సంచిక 11
13-3-1987
శుక్రవారం
16 పేజీలు రూపాయి

కాంగ్రెస్ గాలి రాష్ట్రమంతా వీస్తూంది- 'దేశం ఓటమి' ఆ నాయకులకే కోరిక!

మా హైదరాబాదు విలేఖరి

నిన్నటి సాయంత్రానికి (ఆదివారం నాడు) మండల, జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికల ఫలితాలు వెలువడతాయి. పురపాలక సంఘాల ఎన్నికలు ఇంక కొంత వ్యవధి వున్నప్పటికీ, మూడు వందలకుపైగా వున్న గ్రామీణ జనాభా రాష్ట్రంలో గత నాలుగేళ్ళుగా పరిపాలన చేస్తున్న శ్రీ ఎన్. టి. రామారావు ప్రభుత్వంపై, జనతకుపై తీర్పు ఇవ్వనున్నది. ఈ తీర్పు ఎలావుంటుందన్నదే ఇప్పుడు అందరినీ వేధిస్తున్న ప్రశ్న! దీని వల్ల రాష్ట్ర రాజకీయాలలో రాబోయే మార్పులు ఎలావుండబోతున్నాయన్నదే అందరి ఆలోచన. నాలుగేళ్ళలో మూడుసార్లు ఎన్నికలు గెలిచిన శ్రీ రామారావు ప్రభుత్వం భవిష్యత్తుపట్ల ఇప్పుడు ఇంత ఆసక్తి ఏర్పడడానికి మామూలుగా అయితే అంతగా కారణం కనిపించదు; కాని పరిస్థితులు మారాయని అందరూ అంటున్నారు. కాంగ్రెసు నాయకులు మారారంటున్నారు. ముఠా తగాదాలు సమసిపోయాయంటున్నారు. అందరూ ఏకోన్ముఖంగా తమ ప్రధాన ప్రత్యర్థి, మూడుదశాబ్దాల అవిచ్ఛిన్న పరిపాలనను ఛిన్నాభిన్నంచేసిన రాజకీయ శత్రువును ఓడించడానికి చివరికంటా పోరాడుతున్నారని చెబుతున్నారు. వీటన్నిటికీ తోడు రామారావుకు మునుపటి గాలిలేదని అంటనా; దానిని రూఢిపరచే విధంగా రామారావు సభలకు రాకాపోట్ల జనం పలచగా రావడం ....ఇవన్నీ రాష్ట్రంలో గాలిమార్పును సూచిస్తున్నాయని పలువురి అభిప్రాయం— కాంగ్రెస్‌నాయకులు అయితే అసలు తాము గెలిచినట్లే పొంగిపోతున్నారు. శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలలో పర్యటించి వచ్చిన పిసిసి నేత శ్రీ జలగం వెంగళరావు, అంతా అనుకున్నట్టే జరుగుతున్నదని ధీమా వెలిబుచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెసు మొదటగా గెలిచే జిల్లా శ్రీకాకుళమని ఆయనేకాక ఆయనతోపాటు ఉత్తరాంధ్రజిల్లాలలో పర్యటించిన ద్వితీయశ్రేణి కాంగ్రెసు నాయకులు ఘంటాపథంగా చెబుతున్నారు. శ్రీకాకుళంజిల్లాను కాంగ్రెసు గెలుచుకుంటే, ఇక కాంగ్రెసు గెలవలేని జిల్లాలు రాష్ట్రంలో ఎన్నివుంటాయి? తెలుగుదేశం కుడిరిపెట్టుకపోయినట్లే లెక్క. శ్రీకాకుళంనుంచి పశ్చిమగోదావరి వరకు సముద్రతీరం అంతా పసుపు గాలివీచింది లెక్క అన్నరేమో కాంగ్రెసు నాయకులు అది మువ్వన్నెలుగా మారిందంటున్నారు. రాజాంలో వెంగళరావు సభకు లక్షమంది తరలివస్తే ఇక కాంగ్రెసు గెలవక ఏమవుతుందని వారి ప్రశ్న. రాజాంలో ఎన్టీ రామారావును చూడడానికి మూడువేలమందికి మించి రాలేదని భోగట్టా! రాజాంకు ఒక ప్రత్యేకతవుంది. వెంగళరావు పూర్వీకుల స్వస్థలం అది. అక్కడినుంచి ఆయన పూర్వీకులు వలస వచ్చారట. ఆ అభిమానంఏదైనా వుందనుకున్నా, లక్షమంది జనం రావడం అబ్బురమే!

ఎన్నికలు సమీపిస్తున్నకొద్దీ కాంగ్రెస్, తెలుగుదేశం నాయకులు వారి అంచనాలు వారు ప్రకటిస్తున్నారు. తెలుగుదేశం అంచనాలు 700 నుంచి 800 మండలాల వరకువుంటే, కాంగ్రెసు అంచనాలు 800 మండలాల వరకు వున్నాయి. ప్రజలు ఎవరికి ఎన్ని మండలాలు ఇస్తారో, ఎన్ని జిల్లా ప్రజాపరిషత్‌లు ఇస్తారో ఇక కొద్ది రోజులలోనే తేలిపోతుంది.

ఇక ఈ ఎన్నికలలో కాంగ్రెసుకు పోయేదేమీ లేదని, జీరో ప్రక్కన ఎన్ని అంకెలువస్తే తమకు అది అంత లాభం

....కొరవ 12 వ పేజీలో

కోవూరు గ్రామ పంచాయతి

వేలము నోటీసు & వస్తువుల సరఫరా

అందరికీ తెలియజేయునది ఏమనగా 1986-87 సం. నకు జమ కాబడిన కంపోస్టు మరియు 1987-88 సం. నకు సంబంధించి బస్టాండు ఫీజు (ప్రైవేటు బస్సులకు మాత్రం) కూరగాయల మార్కెట్ ఫీజు (రోడ్డు మార్జిను) వసూలుచేసికొను హక్కు వేలము 26-3-87 తేదీ గురువారము ఉ. 11 గం. లకు బహిరంగముగా వేలము వేయబడును. వేలములో పాల్గొనదలచినవారు ఈ క్రింది చూపబడిన విధముగా ధరావత్తు చెల్లించి వేలములో పాల్గొనవచ్చును. వేలమునకు సంబంధించిన వివరములు ఫీజు పని దినముల పనివేళలందు వచ్చి తెలుసుకొనవచ్చును.

వ. నెం	వివరము	ధరావత్తు
1.	కంపోస్టు గుట్ట 1-కి	రు. 50/-
2.	బస్టాండు ఫీజు (ప్రైవేటు బస్సులకు)	రు. 100/-
3.	మార్కెటు ఫీజు (రోడ్డు మార్జిను)	రు. 100/-
	వస్తువుల సరఫరా	
1.	1986-87 సం. నకు పారిశుద్ధ్య సిబ్బందికి పాదరక్షలు సప్లయి చేయుట	రు. 20/-

గమనిక: పాటదారులు రు. 10,000/- లకు సాల్వెన్సీ సర్టిఫికేటుపొంది దాఖలుచేసి వేలములో పాల్గొనవలయును

-టి. రమణయ్య,
కార్యనిర్వహణాధికారి,

మునిసిపల్ ఆఫీసు, నెల్లూరు

ఆర్. సి. నం. ఎ 1/1121/1987 27-2-1987 తేది

వేలము నోటీసు

నెల్లూరు మునిసిపాలిటీ వారికి సంబంధించియున్న ఈ క్రింది సదహరించిన మార్కెట్లు, గంజిఖానాలు వగైరాలు 1987-88 సంవత్సరమునకు అనగా తేది 1-4-1987 నుండి తేది 31-3-1988 వరకు గుత్తకు యిచ్చు హక్కును తేది 21-3-1987 శనివారము ఉదయం 10-30 గంటల నుండి ఈ క్రింది సదహరించిన గుత్తలు పూర్తి అయ్యేవరకు మునిసిపల్ ఆఫీసునందు శ్రీ మునిసిపల్ కమీషనరు గారిచేగాని లేదా వారి అనుమతిపొందిన ఇతర అధికారిచేగాని, బహిరంగ వేలము జరుపబడునని యిందుమూలముగా తెలియజేయడమైనది. వేలమునకు సంబంధించిన వేలం షరతులు మరియు ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో రెవెన్యూ ఆఫీసు నందు తెలుసుకొనవచ్చును.

1) పనతులవారివీధిలోని శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి కూరగాయ మరియు పూలు, పండ్లు మార్కెట్టు మరియు సైకిలు స్టాండు
2) ట్రైకన్‌రోడ్డు, మార్కెట్టులోని గొర్రెల గంజిఖానా
3) పశువుల గంజిఖానా
4) మునిసిపల్ మార్కెటు, ట్రైకన్ రోడ్డు
5) కూరకాయల మార్కెట్టు, స్టోన్‌హౌస్‌పేట
6) పొదలకూరురోడ్డులోని కూరగాయలు మరియు చేపల మార్కెట్టు
7) సంతపేటలోని మాంసపు మార్కెట్టు
8) కెటిగుంటరోడ్డులోని మునిసిపల్ చేపల మార్కెట్టు
9) పతేఖాన్‌పేటలోని కూరగాయల మార్కెట్టు
10) తిప్పరాజు సత్రం దగ్గర మునిసిపల్ సైకిలు స్టాండు స్థలము పూల మొక్కలు అమ్ముటకు కొట్టము ఇవ్వబడును.

యస్. జగ్గిరెడ్డి
కమీషనరు

పినాకిని తీరం

కంఠశోష ఎందుకో?

పుండబట్టలేక!

రాజకీయపార్టీ బంధంవుంటే మేధావి ముష్టివాడు కావలసిందే; గొర్రెగా మారవలసిందే; స్వతంత్ర ఆలోచన, స్వంత అభిప్రాయం, స్వేచ్ఛాభావాలను తిలోదకాలిచ్చుకోవలసిందే! అందులో నూ పార్టీ అభిమానాలుంటే తప్పక తదయిత భావ సంఘర్షణతో మనస్తాపానికి గురికాక తప్పదు, ఆత్మను చంపుకోవాలి; అభిమానాన్ని వదులుకోవాలి; జీవచ్ఛవంలా మిగలాలి!

రాజకీయాలే వృత్తిగా గలిగినవారికి, పదవీ కాంక్షే లక్ష్యమైనవారికి ఇన్ని చంపుకొని జతివుండవలసిన దుర్గతి తప్పదనుకోండి; ఇతరులకు, ఏదైనా పత్రికేయులకు ఈ ఖర్మ ఎందుకు?- నూతిగా మొహాన అతగరగిన ప్రశ్న, ఇది రాజకీయమైన విశ్వాసము, పార్టీ అభిమానము అనుబంధము కలిగినవారికెవరికైనా- అవకాశవాదులకు తప్ప- ఇతరులెవరికైనా, ఏ వృత్తిలో వున్నవారికైనా ఈ స్వయం విధిత దాస్యం అనివార్యమేమో? ఎవరికివారు కోరి తెచ్చుకునేదైనా, ఆ బంధంనుండి బయటపడలేని బానిసత్వం బాధాకరమైనదే! నాకు ఇటువంటి ఆవేదన ఆవేశాలు అప్పుడప్పుడు కలుగుతుంటాయి. కాని స్వేచ్ఛాజీవిని కాలేని బలహీనత కాంగ్రెస్ బానిసను చేసివేశాయి. దీనినుండి ఇక విముక్తి లేదు!

ఈ స్వగతం అంతా ఎందుకంటే ఒక్కోసారి కళ్ళెదుట జరుగుతున్న సంఘటనలు సన్నివేశాలను చూస్తుంటే ఆ పార్టీ బానిస శృంఖలాలను గూడా తెంచుకొని మనోగతమైన అభిప్రాయాలను వ్యక్తం చేయవలసివస్తుంది; ఎవరికి ఎంతగానైనా కోపాలువానీ,తాపాలురానీ! జిల్లా ప్రజాపరిషత్తు, మండల ప్రజాపరిషత్తులకు పోలింగు పూర్తి అయింది; కోవూరు, విడవలూరు మండలాలకు మాత్రం రేపు (14 తేది) పోలింగ్ జరగవలసి వున్నదనుకోండి! అట్లనే 18 తేది నెల్లూరు, గూడూరు, కావలి మునిసిపల్ ఛైర్మన్ పదవులకు, కౌన్సిలర్ల పదవులకు పోలింగు జరగవలసిఉంది. ఆ ఎన్నికలకుగాని, ఈ ఎన్నికలకుగాని వ్యక్తులపరంగా తప్ప, సంస్థాపరంగా కించిత్ అయినా పని జరిగిందా? జరుగుతున్నదా? అంతపెద్ద పి సి సి ఆఫీసు వుంటే, అంతమంది కార్యదర్శులు తదితర సిబ్బంది వుంటే "ఢిల్లీ సుల్తాన్ పట్టుకపోతాన్" వంటి ప్లాట్‌ఫారం ప్రసంగాలు తప్ప తెలుగుదేశం రాష్ట్రాభివృద్ధికి ఏవిధంగా గొడ్డలి పెట్టుగా వుంది, కాంగ్రెస్‌ను బలపరచవలసిన అవసరం ఏమిటి.... ఇటువంటి సమస్యలనుగూర్చి ప్రజలకు విశదంచేసే సారస్వతాన్ని అచ్చువేయించి పంచగలిగిందా? ఒక్క జండా అయినా సరఫరా చేయగలిగిందా? అభ్యర్థులకు ఆర్థికంగా అణువంతైనా సహాయపడగలిగిందా? ఇక దీని ప్రయోజనం ఏమిటి? బెంగళూరు వుగారి అధ్యక్షత లోని ప్రత్యేకత ఏమిటి?

డి సి సి. అధ్యక్షుడు ఏమైనాడు? ఒక్క మండలంలోనైనా తొంగిచూశారా? అభ్యర్థులకు పార్టీపరంగా సలహా ఏమైనా ఇచ్చారా? పచ్చిపచిధులను, ఇతర సహాయాలను అందజేశారా? ఆ సామ్మంతా ఏమైంది? జిల్లాలోని మూడు మునిసిపాలిటీలకు ఎన్నికలు జరగబోతున్నాయి! వీటికి అభ్యర్థులను ఎవరు నిర్ణయించాలి? ఏవిధంగా నిర్ణయించాలి? జిల్లా కాంగ్రెస్‌లోని వివిధ విభాగాలకు చెందిన ప్రతినిధులతో కూడిన కమిటీ నిర్ణయించాలి; ఆ విధంగా జరిగిందా? గూడూరు, కావలి బాధ్యతలు అక్కడివారికి వదిలేసి, తన స్వంత ఎస్టేటు అన్నట్టుగా నెల్లూరు మునిసిపాలిటీలో తన ఇష్టంవచ్చినట్టు ఇద్దరు ముగ్గురికి ఆశచూపి, ఆఖరుకు ఒక్కడికిచ్చి గందరగోళం సృష్టించారేగాని, తాను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా వ్యవహరించగలిగారా సుబ్బారెడ్డిగారు? జిల్లా కాంగ్రెస్‌లోని వివిధవిభాగాల ప్రతినిధులను ఏమైనా పిలిచి అడిగారా? కనీసం వారనేవారొకరున్నట్టు గుర్తించారా? వెనుకబడిన తరగతుల సెల్‌కు తాను తన మనిషిగా నియమించుకున్న శ్రీ పరశయ్య జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుని 'ఏకపక్ష వైఖరి' నిరసనగా రాజీనామా ఇచ్చారంటే సుబ్బారెడ్డిగారు జిల్లా కాంగ్రెస్‌సంఘాన్ని, మునిసిపాలిటీని తనస్వంతదిగా ఏవిధంగా భావిస్తున్నారో విదితం కావడంలేదా? ఇతర విభాగాల కన్వీనర్లు పరశయ్య నుండి కాస్త ధైర్యాన్ని కూడదైనా తీసుకోలేకపోయారు. రాజీనామాలివ్వమనడం నా ఉద్దేశ్యంకాదు; one man show ను నిరసించడానికిగూడా వీరికి ధైర్యం లేకుండాపోవడం దౌర్భాగ్యం. చెరువుకు గుండెగలిగిన జనార్దనరెడ్డిగారుకూడా ఇంత పిరికివారిపోయారేమి? కాంగ్రెస్ కార్యవర్గ సభ్యులు నోరు మెదపలేకున్నారెందువల్ల?

ప్రజల్లో కాంగ్రెస్‌కు అనుకూలత వుంది. ఛైర్మన్ అభ్యర్థి నిష్కళంకులైన యువకుడు శ్రీ ఆనం చంద్రశేఖరరెడ్డి గెలవాలి; గెలిచితీరుతారుకూడా! కాని గత కౌన్సిల్‌లో వుండి గొడ్డుబాధ్యతలవల్ల మునిసిపాలిటీని పీక్కుతిన్న పెద్దలు కొందరు ఈసారి కూడా పోటీచేస్తున్నారు. ఏ పార్టీకైనా చెందనీ, ఏవర్గానికైనా చెందనీ అటువంటివారిని ఘనంగా ఓడించి, మంచివారిని ఎన్నుకొని కొత్త కౌన్సిల్ అంతస్తును ప్రతిష్ఠను పొందాలి పెంచాలి!

అట్లనే జిల్లా కాంగ్రెస్‌లో కూడా మార్పు రావాలి అది అవశ్యకంగా జరిగితే అన్నివిధాల మంచిది! జిల్లా కాంగ్రెస్ అధ్యక్షపదవి సుబ్బారెడ్డిగారికి బదులు, అనుభవజ్ఞులైన సేవాతత్పరులకిస్తే ఈ కంఠశోష ఎందుకుంటాం? పుండబట్టలేక!

కష్టజీవుల పార్టీలా?

కమ్యూనిస్టు పార్టీలు కష్టజీవుల పార్టీలా? అందునా సి. పి. ఐ. పేదప్రజాప్రాతినిధ్యం వహిస్తుందా? మండల ఎన్నికలలో వీరి ఆర్భాటాన్ని, ఆడంబరాన్ని, అవినీతి మార్గాలను చూసిన తర్వాత సిగ్గు సిగ్గు అనుకోవలసివస్తున్నది!

నెల్లూరు మండలానికి పోటీ చేసిన సి. పి. ఐ. అభ్యర్థి కష్టజీవులు,కార్మికుల ప్రాతినిధ్యం వహిస్తున్నారంటే నమ్మండి! ఎంత ప్రచారం, ఎన్ని వాహనాలు, ఎంతమంది మనుషులు, ఎన్ని జండాలు, ఎన్ని బ్యానర్లు, పూల పరుపు.... వాళ్ళోయ్ గుండె పగులుతుంది! సి. పి. ఐ. వారి ప్రచారం హోరెత్తించేసింది: ఒకరోజైతే తమ ట్రాక్టర్లు, ఒక లారీ మూడునాలుగు వ్యాన్లు, ఒక కారు.... వీటన్నిటినిండా జనం! ఈ ఒక్క ప్రదర్శనానికి ఎన్ని వేలై వుంటుంది? ఒకవూళ్ళో మూడు నాలుగుచోట్ల తప్పెట సంబరం.... ఈ విధంగా అన్నివూళ్ళలో జరిగివుంటే ఎంతైవుంటాలి? ఎలక్షన్ పూర్తి అయ్యేటప్పటికి అన్నిటికి కలిసి మొత్తం ఎన్ని లక్షలైవుండాలి? ఒక మండలం ఎన్నికకు ఇంతడబ్బు మంచినీళ్ళ ప్రాయంగా ఖర్చుపెట్టిన వ్యక్తి కష్టజీవుల మంచి చెడ్డలు కాపాడుతారా? గొర్రెలకు తోడేళ్ళు రక్షణ ఇస్తాయా?

రోశయ్యగారన్నట్లు వీరి డ్రస్సులు అంతా ఎర్రదైనా, తనువునిండా చీర కట్టుకున్నారు. ప్రజల చెంతనున్నా సుఖం పొందలేకపోయారు!

కమ్యూనిస్టు పార్టీలు కష్టజీవుల పార్టీలని పిలుచుకోవడానికి ఇక అర్హంగా ఏమి!

హిందూమత ప్రాశస్త్యం భారతీయ సంస్కృతి సంప్రదాయాల విలువలనానికి యువకులలో శిక్షణ పెంపొందించడానికి తమపార్టీ పుట్టిందంటారు బి. జె. పి. వారు దొంగబట్టలు వేయించడమా శీలం పెంపొందించడంలో వీరు యువకులకు చెప్పే మొదటిపాఠం?

ఈరోజుల్లో తత్వరెన్న బూతు తెలిసి తప్పదనమే,

NSR

జమీన్‌రైతు

ఇంకొక వూపు!

పదకొండవతేదీ పది జిల్లా ప్రజాపరిషత్తులకు, 444 మండల ప్రజాపరిషత్తులకు జరిగిన ఎన్నికలలో ప్రజలతీర్పు కాంగ్రెస్‌కే అనుకూలంగా వుండవచ్చునని పోలింగు సరళినిబట్టి వూహింపబడుతున్నది. ఎన్నికలు జరిగిన పది జిల్లా ప్రజాపరిషత్తులలో ఆరు కోస్తాజిల్లాలు, నాలుగు తెలంగాణా జిల్లాలు. ఈ పదీ, ఒకటిరెండు తప్పిపోయినా, తక్కినవి కాంగ్రెస్‌కు దక్కవచ్చునని వూహ. మండల ఫలితాలు వీటికి భిన్నంగా వుండబోవు.

14 తేది కొరవ జిల్లా ప్రజాపరిషత్తులకు, 11 తేది జరగవలసివుండి హైకోర్టు తీర్పుతో నిల్చిపోయిన పదమూడింటితో కలుపుకొని, కొరవ మండలాలకు 14 తేది పోలింగు జరుగనున్నది. మొదటితడవ పోలింగులో ప్రజలు తెలుగుదేశం అధికారపీఠాన్ని ఒక కుదుపు కుదిపారు; 14 తేది పోలింగు మరొకవూపు వూపగలిగితే, ముఖ్యమంత్రి ఎన్టీరామారావు తన కుమారుణ్ణి తన రాజకీయ వారసుడుగా ప్రకటించుకొని శాశ్వతంగా ఆంధ్రప్రదేశాన్ని ఏలాలని కంటున్న పగటికలలు పటాపంచలైపోగలవు. పదకొండు, పద్నాలుగు తేదీలలో గ్రామీణ ప్రజలు తెలుగుదేశం ప్రభుత్వాన్ని వ్రేళ్ళు కదలబారేటట్లు వూపితే, పద్దెనిమిదవతేదీ రాష్ట్రంలోని పట్టణ ప్రజలు తమ వ్యతిరేక తీర్పుతో దాన్ని తుదముట్ట పెకలించివేయగలరు.

జిల్లా ప్రజాపరిషత్తులు, మండల ప్రజాపరిషత్తులు, మునిసిపాలిటీలలో ప్రజలు ఇచ్చేతీర్పు ముఖ్యమంత్రి, ఆయన అనుచరులు నిత్యం వల్లించే ఆరుకోట్ల ఆంధ్రుల తీర్పే కాగలదు. ఆ ఆరుకోట్ల ఆంధ్రులు తమకు వ్యతిరేకమైనప్పుడు, తెలుగుదేశం ప్రభుత్వం ఒక్కరోజుకూడా అధికారంలో వుండే నైతికహక్కును కోల్పోతుంది. అటువంటి సుదినాన్ని కల్పించవలసినవారు 14, 18 తేదీలలో తమ ఓటుహక్కును వినియోగించుకోబోయే ప్రజలేనని వేరుగా చెప్పనవసరంలేదు.

తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో శాశ్వత ప్రయోజనాన్ని సమకూర్చే అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడిపోయాయి. ఓట్ల సంపాదనకు వుపయోగపడే చిల్లరమల్లర కార్యక్రమాలమీద, పార్టీకి బలాన్ని చేకూర్చుకునే ప్రచారంమీద కోట్లాది ధనం దుబారా చేయబడుతున్నది. ప్రథమంలో రాజకీయమైన అవినీతి తగ్గినట్లగుపించింది కాని, రానురాను అది అలివికానంతగా పెరిగిపోయింది. తెలుగుదేశం పార్టీలో, ప్రభుత్వంలో డబ్బు చేయలేనిపనంటూ లేకుండాపోయింది. నిత్యపాలనమీద పార్టీ ప్రభావం మితిమీరిపోయింది. నాయకుని నిరంకుశత్వం, అల్లుళ్ళు కొడుకుల ఆధిపత్యం, కులతత్వం పాతుకొనిపోతున్నాయి. వేషాలతో వాగ్దానాలతో గంభీరమైన మాటలతో ప్రజలను వంచించవచ్చుననే అభిప్రాయం రామారావులో నాటుకొనిపోయింది. కోర్టు తీర్పులు, ప్రజాభిప్రాయం, సామాన్య నీతిని ఖాతరుచేయడం మానివేశాడు. ప్రభుత్వ యంత్రాంగమంతా పార్టీ ప్రయోజనాలకు వినియోగపెట్టుకోబడుతున్నది. శాంతి భద్రతలు, సత్పరిపాలన సెలవుతీసుకున్నాయి.

రాష్ట్రంలో తెలుగుదేశేతరులేకాదు, తెలుగుదేశంలోని వారికికూడా ముఖ్యమంత్రి అన్నా, ఆయన వైఖరులు విధానాలన్నా మొహం మొత్తింది; దుస్సహపరిస్థితి ఏర్పడింది. వ్యక్తిగతమైన ఈ నిరంకుశపాలన నుండి రాష్ట్రానికి, రాష్ట్ర ప్రజలకు విముక్తి కలగడానికి దేవుడు ప్రసాదించిన వరంవలె ఈ పంచాయతీరాజ్య వ్యవస్థ ఎన్నికలు వచ్చాయి. ఈ ఎన్నిక ఫలితాలు తెలుగుదేశం ప్రభుత్వ పతనానికి నాందిపలకాలి. పదకొండవతేది ఓటింగు సరళిని వింటుంటే ప్రజలు ఈ ధర్మకర్తవ్యాన్ని నెరవేర్చగలరని, తెలుగుదేశాన్ని మరొకవూపు వూపగలరనే విశ్వాసం కలుగుతున్నది!

జమీన్‌రైతు

19.3.1937

జస్టిసుపార్టీకి అంత్యక్రియలు
ఎత్తరమ్మ జస్టిస్కు హారతి
విభవలందరు
కొత్తకుండకు నిప్పులుబోసి
తెత్తదాళ్ళు ఉగ్గబేసి
ఉత్తరూపుడు కోళ్లవేసి
దిక్కులేదని వేసిక ॥ఎత్త॥

(37 ఎన్నికల్లో జస్టిసుపార్టీ ఘోరపరాజయాన్ని ఎద్దేవాచేస్తూ వ్రాసినగేయమిది, దానిపైనే బెజవాడ రామచంద్రారెడ్డివంటి పెద్దలు జస్టిస్‌పార్టీకి పాడెకట్టి, నిప్పుకుండ చేతపట్టి అంత్యక్రియలు చేస్తున్నట్లు ఒక కార్టూనుకూడా చిత్రించారు)

ఇది నిజమేనా?

కాంగ్రెసులో పనిచేసిన రైతులకందరికినీ, ఇదివరకువలెగాక ఈ సంవత్సరం ఇతర రైతులకన్న ముందుగా శిస్తులు చెల్లించవలెయునని, యెట్టి పికాయిలు ఇవ్వరాదని వీలు లేదనియూ చెప్పుమని దాసిలకొండ శర్మంగారికి రెడ్డిగారు హుకుం పంపారటనే. నిజమేనా? ఇదివరకు ఎన్నడైనా మా దగ్గర శిస్తులను వదలిపెట్టియుండి, న్యాయమైన మాటాల ఇవ్వయుండలేదే! ఎందుకీ గ్రుడ్డి బెదరింపులు.

—ఒకరైతు

పంచాయతి ఆఫీసర్
వింత చర్యలు
ఎన్నికలు అయిపోయిన తర్వాత

50 ఏళ్ల క్రితం ఈ వారం

మా జిల్లా పంచాయతి ఆఫీసరుగారు వేయి కన్నులు పెట్టుకుని పనిచేస్తూ వున్నట్టుంది. ఏయే గ్రామాల్లో రామచంద్రారెడ్డిగారికి ఓట్లు రాలేదో అపూరిదోర్దులమీద వీరిదాడి కనపడుతున్నది. ఉదయగిరి తాలూకాలో చేపూరిగ్రామం రామచంద్రారెడ్డిగారికి ఓటివ్వ నిరాకరించింది. ఆ బోర్డు తగినంత శ్రద్ధగా పనిచేయుటంలేదనే కారణంతో ఎందుకు రద్దు చేయకూడదో సంజాయిషీ యివ్వమని నోటీసు జారీ అయింది. ఈ గ్రామంలోవుండే గ్రామకు స్కూలుకూడా మూసివేయమని పంచాయతి ఆఫీసరుగారు సిఫారసు చేశారట.

పొదిలి తాలూకా

కంభాలపాటి రైతులు వెంకటగిరి కుమారరాజాగారికి ఓటివ్వలేదని ఎస్టేటు నౌకర్లు రైతులకు కట్టి, కందపగైగాలకు కర్మట్లు నిరాకరించుచున్నారు.

పొదిలిలో అలుగువాగు పరమరయుండు పొలం ఇటీవల కరణం ప్రీతియైనను వీటికిదాలాలు మట్టిపగైరాలకు పర్మిట్టులివ్వక బాధలు పెట్టుచున్నారు. కిస్తీ ఆరంభించారు. పట్టాలు ఒట్టాకాలేకనే దర జప్తిచేయుట మొదలుపెట్టారు.

ఇటువంటి చర్యలు ప్రజలయందు సంఘభావం ఎస్టేటువట్ల అవిశ్వాసం పెంచుటకు ఉపకరించెను. జమీందారులు ఇకనైనను రైతుల విశ్వాసమును కాపాడుకొన యత్నింతురుగాక!

ఆలోచించి ఓటు చేయండి!

నెల్లూరు మునిసిపాలిటీ ఎన్నికలు జరుగుతున్నాయి. పోటీ చాలా తీవ్రంగానే వుండేట్లుంది. ఈ సమయంలో పరిశీలిస్తూ స్థిమితంగా, సమగ్రంగా ఆలోచించి ఓటు వేయడం అవసరం.

పురపాలక సంఘం విషయంలో నెల్లూరుకు చాలా అన్యాయం జరుగుతూంది. సరైన పరిశుభ్రతలేదు. రోడ్లు సక్రమంగాలేవు. డ్రైనేజి సంగతి సరేసరి. మంచినీటి కొరత సరేసరి. రోడ్లను ఆక్రమించుకుని అంగళ్ళు పెట్టినవాళ్లను తొలగించండి మహాప్రభూ అని విన్నవించుకుంటే, వాళ్ళకు కరెంటు సరఫ…

జనవాణి

కూడా చేసి గౌరవిస్తున్నారు. బస్టాండు, మార్కెట్లమాట చెప్పుకొనే అవసరం లేదు. పాఠశాలలను గురించి మాట్లాడితే చదువుపోతుంది. 10 తరగతిలో 10 శాతం ఫలితంకూడా సాధించలేకపోతున్నాయి. ఆఫీసు అంతా అవినీతిమయం.

ఈ అస్తవ్యస్త పరిస్థితులలో మన మునిసిపాలిటీకి సమర్థుడైన ఛైర్మన్, సేవాభావం కలిగిన కౌన్సిలర్లు కావాలి. ఓటర్లు పార్టీలను ప్రక్కనపెట్టి, ఊరి అభివృద్ధినిమాత్రం దృష్టిలో పెట్టుకొని అన్నివిధాలా అభివృద్ధిని చేకూర్చిపెట్ట

—కొరవ 13 వ పేజీలో

మన కవులగురించి మనం చాలా తెలుసుకోవాల్సివుంది!

20 వ తేది 'జమీన్‌రైతు' లోని "కవిత్రయ జయంతులు" నాకు చాలా ఉత్సాహకరంగావుండినది "నా నెల్లూరు జ్ఞాపకాలలో" మనం చరిత్రా చైతన్యహీనులమని రాశాను. తిక్కనలాంటి అంత బ్రహ్మాండమైన కవిబ్రహ్మ నెల్లూరిలో వెలసి తన ఉద్గ్రంథాన్ని శ్రీ హరిహరునికి అంకితంచేస్తే ఆయన ఇల్లు పాటూరులో ఎక్కడో, ఆ హరిహరనాథుని దేవాలయం ఎక్కడో ఏ రాతలూలేదు. ఏనాడో వెలసిన పాశ్చాత్య కవులు, కళాకారులు ఇండ్లు, వారు నివసించేసిన ప్రదేశాలు, వారు కూర్చున్న కుర్చీలు కూడా నేటివరకు అతి అమూల్యంగా ఆదరిస్తారు. అలాంటి చారిత్ర దృక్పథం మన జనంలో వస్తేకాని ఆత్మగౌరవం, ప్రజాస్వామ్య సదవకాశం అలవడదని నా నమ్మకం.

ఈ విషయంలో శ్రీ అగస్త్య రెడ్డి వెంకటరెడ్డిగారు (వారివి నాకు తెలియదు. నాకు పరిచితులుకారు) చాల కృషి చేస్తున్నట్లున్నది. వారిని అభినందిస్తున్నాను వారు శ్రీ త్రిపురనేని రామస్వామి చౌదరిగారిని గురించి వ్రాసిన వ్యాసంకూడా బాగున్నది. ఇంకా ఎంతో పరిశోధన చేయవలసిన అవసరాన్ని గూర్చి నేను గట్టిగా చెప్పనక్కరలేదు.

కవులగురించిన పుస్తకాలేకాక, సాహిత్యకారుల కథారచయితల పిక్చర్ పోస్టుకార్డులనుచేసి వాటిని విక్రయించడం మొదలైన అనార్థణీయమైన పబ్లిసిటీ ప్రోగ్రాములు చేపట్టవలసియుంది. తెలుగువారికేకాక, ఇతరులకుకూడా మన కళాకారులను గురించి, కవులనుగురించి తెలియవలసిన అగత్యంవుంది. ఇలాంటి కార్యక్రమాలలో కొంత పాలుపంచుకొని, రొచ్చుగుంట రాజకీయాలలోనుండి యువకులు తొలగుతారని ఆశిస్తున్నా. No business like show business

హైదరాబాదు.- ప్రొఫెసర్ కె. శేషాద్రి

★

మేము-మీరు

ప్రతివార్డులో పేచీలే- అయినా కాంగ్రెస్ కుదుటపడింది!

[illegible]

న్యూస్ పాయిట్రి

-వేపకొమ్మ

సీట్లు!! ఓట్లు!!!

చిన్న సీట్లకోసం పాట్లు
ఎవర్ని వరించాలో తెలిసి టిక్కెట్లు
వేరు ఓట్లకోరకు ఎగడాట్లు
ఎన్నికల పరమపదసోపాన పటంలో
ఎవరెక్కువారో పెద్దనిచ్చెనమెట్లు!!!

త్రైనేజి లీకేజి

ట్రంకురోడ్డు లీకేజి
పొంగిపొర్లు డ్రైనేజి
[illegible]

[illegible]
ఎందుకో మున్సిపాల్టి
[illegible]....

బురద రాజకీయం

[illegible]

కార్యకర్తలను కలేసుకోవడమే తెలుగుదేశానికి అలివికానిపని!

[illegible]

In the Court of the Subordinate Judge, Nellore.

E. A. No. 209/1985 - E. P. No. 63 of 1983

O. S. No, 49 of 1978

SYNDICATE BANK, NELLORE.
represented by its Manager —Plaintiff/D,Hr.
Vs.

1. K. VIJAYAKUMAR
2. V. SUBRAHMANYAM -Defendants/J.Drs.

SCHEDULE

Machinery and accessories fully described below and found in the building bearing No. 24/46 in Kodandaramapuram, Usmansahebpet, Nellore.

1) CADMACH Rotary ampoule washing machine with 1/2 H. P. A. C. 220/230 Volts Electric Motor Built in air compressor, unit stainless steel syrings with four S. S. Washing needles and S. S. Tank valued at Rs. 11,200-00

2) CADMACH automatic filling and sealing machine for 5 to 10 ML ampoules complete with 1/2 H. P. A. C. 220/230 Volts Electric Motor built in air compressor and syring valued at Rs. 12500/-

3) KILBURN electrically operated water still with a capacity of 2.5 to 4.5 liters per hour and hearing load of 3 E Sr. No. W. S. 129 valued at Rs. 1,275-00

4) KILBURN model 012 Electrically operated oven suitable for maximum temperature of 200 Degrees centigrade with 6 K V bearing load valued at Rs. 6740-00

5) Aluminum Trays size 32"×16"×1½"suitable for the above oven 12 valued at Rs. 900-00

N. B. : ఈ పైన వివరించిన [illegible] నెల్లూరు W 22/156 [illegible] 28-3-87న మధ్యాహ్నం 1 గం॥ నుండి 6 గం॥ వరకు బహిరంగముగా వేలం [illegible]

T. Ramani Krupavathi,
Advocate (Commissioner)

తెలుగుదేశంలో చాలామంది వున్నారట.

ఆవం కోటాకు పెద్దగా అభ్యర్థులు లభించినట్లులేదు కె. వి. రాఘవరెడ్డి [illegible]

ఆ కళ్లలో తళుకు కలకాలం ఉండాలి

మార్గదర్శి

ఆ పాప అపార సంతోషం సంతృప్తి గురించే ఇప్పుడూ ఎప్పుడూ మీ ఆరాటం! ఆమె కన్నుల్లో ఆ సంతోషపు వెలుగులు కలకాలం వర్ధిల్లడానికి ఈ రోజే మార్గదర్శిలో చేరండి.

మీ డబ్బుకు సురక్షిత దుర్గం మార్గదర్శి. ఎన్నో ఏళ్ళుగా తన ఎనలేని సేవలతో వేనవేల సభ్యులలో కలిగించిన అనంతమైన సంతృప్తి, అచంచల విశ్వాసం మార్గదర్శి నిజాయితీకి నిబద్ధతకు నిదర్శనం. ఆర్థిక ఒడిదుడుకులనుంచి సభ్యుల్ని చేదుకోవటంలో మార్గదర్శి చూపే శ్రద్ధ సభ్యుల ప్రయోజనాలకు నిరామరక్ష సభ్యులందరి అభ్యుదయానికే ఈ అవిరళ కృషి.

ఈ అనన్య ప్రతిష్ఠ ఆర్జించడానికి మార్గదర్శి ఇరవైనాలుగు సంవత్సరాలు పరిశ్రమించి ఈనాడు యావద్దేశంలో అగ్రగామి చిట్‌ఫండ్ సంస్థగా పురోగమిస్తున్నది. అంచెలంచెలుగా ఎదుగుతూ మార్గదర్శి వార్షిక వ్యాపారం ఇప్పుడు రు 60 కోట్లు దాటింది. మీ వివిధ అవసరాలకు అనుగుణంగా రకరకాల మొత్తాలలో ఎన్నెన్నో చిట్‌లు మార్గదర్శి మీ కోసం సిద్ధం చేసింది.

ప్రస్తుత పథకం

చందా	నెలలు	మొత్తం	సభ్యులు
400	25	10,000	25
1000	25	25,000	25
2000	25	50,000	25
200	50	10,000	50
400	50	20,000	50
500	50	25,000	50
1000	50	50,000	50
2000	50	1,00,000	50
4000	50	2,00,000	50
5000	50	2,50,000	50
8000	50	4,00,000	50

బ్రాంచీలు :

- బషీర్‌బాగ్, హైదరాబాద్.
- లకిడికాపూల్, హైదరాబాద్.
- చిక్కడపల్లి, హైదరాబాద్.
- అమీర్‌పేట్, హైదరాబాద్.
- ఎమ్.జి.రోడ్, సికింద్రాబాద్.
- వి.ఎమ్.సి.కాంప్లెక్స్, విజయవాడ.
- బందర్‌రోడ్, లబ్బీపేట్, విజయవాడ.
- జగదాంబ జంక్షన్, విశాఖపట్నం.
- స్టేషన్‌రోడ్, గుంటూరు.
- జె.పి.యన్.రోడ్, వరంగల్.
- టి.నగర్ రాజమండ్రి.
- సుభాష్‌రోడ్, కాకినాడ.
- స్టేషన్‌రోడ్, కర్నూలు.
- వైరారోడ్, ఖమ్మం.
- నరసింహారావుపేట, ఏలూరు.

డబ్బుకోసమేనా మీ చింత! మార్గదర్శి ఉన్నది మీ చెంత!!



మార్గదర్శి చిట్‌ఫండ్
ప్రైవేట్ లిమిటెడ్.
రిజిష్టర్డ్ మరియు సెంట్రల్ ఆఫీసు :
ఆబిడ్ సెంటర్, హైదరాబాద్ - 500 001.

సింహపురి సింహాసనం ఎవరిది?

ఫలితం ఊహాకందనిదేమీ కాదు!

[illegible]

కాంగ్రెస్ అభ్యర్థిని హర్షాతిరేకంతో స్వాగతిస్తున్నారు-
దేశం అభ్యర్థిని అసంతృప్తి మేఘాలు క్రమ్ముకుంటున్నాయి!

[illegible]

— కొరకు 8వ పేజీలో

జయపతాక జె. కె. రెడ్డిదే!

జిల్లాలోని 44 మండలాలలో వివిధ పార్టీ అభ్యర్థులుగా, స్వతంత్రులుగా పోటీ చేసిన 188 అభ్యర్థులు జిల్లా ప్రజాపరిషత్తుకు పోటీచేసిన ముగ్గురు అభ్యర్థుల భవిష్యత్తు బ్యాలెట్ పెట్టెలలో భద్రంగా నిక్షిప్తమై ఉంది. కోవూరు, వింజమూరు మండలాలకు రేపు (14 తేది) పోలింగు జరగబోతున్నది; ఆ రెండింటికోసం కలిసి ఉండి అభ్యర్థులు పోటీ చేస్తున్నారు.

జిల్లా ప్రజా పరిషత్తుకు సంబంధించి ఇంతవరకు 46 మండలాలలో పోలింగు పూర్తి అయిపోయింది. ఆది వారం (15 తేది) సాయంత్రానికి ఫలితాలు ప్రకటితమవుతాయి. 11 తేది పోలింగు జరిగి, ఫలితాలకోసం 15 తేది సాయంత్రం వరకు వేచివుండవలసిరావటం. ఊహాగానాలతో, కూడికలు తీసివేతలతో, రకరకాలలెక్కలతో సతమతమైపోవలసి ఉంటుంది. పోలింగుసరళి, ఓటర్లమనస్తత్వం అనుకున్నంత స్పష్టంగా లేవు. రామారావు గ్లామర్ తగ్గింది; కాంగ్రెస్‌కు మమత హెచ్చింది అనేవి వివాదరహితమైన విషయాలైనా తగ్గుదల, హెచ్చుదల ఎంత అనేది ఊహకు అందటం లేదు; అంచనాకు సాధ్యం కావడంలేదు. ఓటరు వైఖరిఏమిటో, ఆలోచనఏమిటో, అడుగు ఎటో తెలుసుకోవడం కష్టతరమని పిస్తోంది. ఎవరు ఎవరికి ఓటు వేసివుంటారు అనేది అంతుపట్టడంలేదు. అంతా దాక్షిణ్యం. మాటలమీద ఆధారపడి లెక్క వేసుకుంటే బోల్తాపడవలసివస్తుంది. అత్యధిక సంఖ్యాకులైన ఓటర్లు మనసులో నిజాభిప్రాయాన్ని దాచుకొని, పైకి పెదవి విప్పకుండా మౌనం వహించారు. ఒకవేళ ఎవరికివేస్తావు అనో, వేశావు అనో అడిగితే, అడిగేవారి వైఖరినిబట్టి వారికి ప్రియంగా వుండేటట్లు జవాబుచెప్పారు. కొందరు అభ్యర్థులు డబ్బు ధారాళంగా వెదజల్లారు; ఓటర్లను కొనుగోలుచేయడానికి ప్రయత్నించారు; డబ్బుప్రభావానికిఓటర్లు మారిపోయివుంటారనుకోవడంకూడా పొరపాటవుతుంది; విశ్వసనీయమైన అభిప్రాయం ఏమిటంటే ఓటర్లు గడ్డిమేసిఉంటే డబ్బు పని చేసివుండవచ్చు అయితే ఒకటిమాత్రం వుంటుంది. మా సమాచారం ప్రకారం పోలింగుకు మూడునాలుగురోజులముందే తెలుగుదేశం గుడారంలో నిరుత్సాహం ద్యోతకమైందన్నారు; కాంగ్రెస్ లో

పోలింగ్ అనంతర పరిశీలన

నిజం; తాము ఓటువేయదలచుకున్న పార్టీవారు పోయినా లేకపోయినా ప్రజలు అలవాటుపడిపోయింది!

ఈ నేపథ్యంలో జిల్లా ప్రజాపరిషత్తు, మండలాల ఫలితాలు ఊహించుకోవలసి మాత్రం చివరిరోజుల్లో ఉత్సాహం ఎక్కువైక మార్పులు కనపడ్డాయి. ఎంతవరకు నిజమో తెలియదు కాని వ్యక్తి వేడుగాని పోలింగు తర్వాత కావలిలో జరిగిన ఒక సభలో మంత్రి శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రకటించారట: జిల్లా ప్రజాపరిషత్తుకు తెలుగుదేశం అభ్యర్థి శ్రీ బీదా నారాయణరెడ్డి ఘన విజయం పొందుతాడని, రాష్ట్రంలో 'దేశ ఎకి' అదే పోతే అది నాక్రుబాన్దరటు అది అత్యధికంతో జరుగుతుందనో, జెడ్ అయన వాస్తవ పరిస్థితిని అంచనా వేయలేకపోయారో అర్థం కావటంలేదు గాని, ఆయన ఆ విధంగా ప్రకటించి వుంటేమాత్రం అది విడ్డూరమే అవుతుంది.

కాంగ్రెస్‌కు 25 నుండి 30 మండలాలు రావచ్చునన్న గతవారపు అంచనాలో ఈ వారంకూడా పెద్దమార్పు కనపడటంలేదు. తక్కువగా అయినా 25 వస్తాయనేది రాజకీయతర పరిశీలకుల అంచనాలకుకూడా సరిపోతున్నది. జిల్లా ప్రజాపరిషత్తు చైర్మన్‌పదవి కాంగ్రెస్‌దే నని దృఢంగా చెప్పవచ్చునని పరిశీలకుల అభిప్రాయం. అంటే జె. కె. రెడ్డి జయపతాకను ఎగురవేయగలడన్నమాట. జి. ప్ర. ప. చైర్మన్ ఫలితాన్నిగూర్చి ఇంత దృఢంగా ఎట్లా చెప్పగలుగుతారు అనేది అడుగదగిన ప్రశ్న. మెజారిటీ మండలాలు కాంగ్రెస్‌కు రావటం ఒక కారణమైతే; సి. పి. ఐ., బి జె. పి వారు జి. ప్ర. ప. ఓటును హస్తానికివ్వ నుండటం మరొక ముఖ్య కారణం. తెలుగు దేశానికివచ్చే మండలాలు తక్కువైనా, వాటిలో కాంగ్రెస్‌కు వచ్చే మండలాల కంటే ఎక్కువ మెజారిటీ రాకూడదా? కాంగ్రెస్‌కు సి. పి. ఐ., బి. జె. పి. ఓట్లువస్తే తెలుగుదేశానికి సి పి. ఎం. ఓట్లు వస్తాయిగదా? ఈ రెండు విషయాలు ఆలోచించదగినవే; త్రోసివేయదగినవి కాదు, కాని మండలాలలో ఎవరు గెలిచినా మెజారిటీ బ్రహ్మాండంగా వుండబోదని ఓటింగు సరళినిబట్టి అనుకోవచ్చు. కాంగ్రెస్, తెలుగు దేశాలలో ఏ పార్టీకి బ్రహ్మాండమైన మెజారిటీ ఇచ్చే మండలం ఒక్కటీ కనపడదు. అందువల్ల

—కొనసాగింపు 8 వ పేజీలో

నెల్లూరు నలుచెరగుల్లో

విలేఖరుడు

ఎన్నికల సప్లిమెంటు

మండల, జిల్లా ప్రజాపరిషత్ ఎన్నికల ఫలితాలతో 15 తేది ఆదివారం రాత్రి జమీన్‌రైతు ఎన్నికల సప్లిమెంట్ వెలువడుతుంది. పాఠకులు, ప్రకటన కర్తలు గమనించ మనవి.

పేజీల సవరణ

ఈ సంచికలో 10 పేజీ నంబరు 12 గా, 14 పేజీ 16 గా పొరపాటున ప్రచురితమైంది. గమనించుకోగలరు.

మరణాలు

రేగా సోదరులలో రెండవవారైన శ్రీ రామచిన్నిరెడ్డి (82) 10తేదిహఠాత్తుగా పొదలకూరులో మరణించారు. ఆయనకు ఏడుగురు కుమార్తెలు, ఇద్దరు కుమారులు, ఆ కుటుంబంలో ఆర్థికంగా బల హీనుడు ఆయనొక్కరే.

రామచిన్నిరెడ్డి పొదలకూరు సర్పంచ్‌గాకూడా వుండినారు.

* * *

గూడూరు మైకా ముఖ్యులు శ్రీ ఎల్. ఎస్. రెడ్డి (78) 6 తేది దివంగతులైనారు. ఆయనకు ఒక కుమార్తె; గూడూరు కాంగ్రెస్ ముఖ్యులు శ్రీ ఎల్లసిరి గోపాలరెడ్డి ఆయన అల్లుడు.

* * *

ఇరిగేషన్‌శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా చిత్తూరులోవున్న శ్రీ పి రాజగోపాలయ్య, కొడవలూరు సూపర్‌వైజర్ శ్రీ మోహనరామయ్యగారల తల్లి శ్రీమతి సుబ్బమ్మ (72) కాలధర్మం చెందింది.

పై కుటుంబాల వారందరికీ మా సంతాపం తెలియజేస్తున్నాము.

నెల్లూరు బజారు

మొలగొలుకు	(పాతవి)	1700-00
,,	(కొత్తవి)	1450-00
ఐ ఆర్. 20	(పాతవి)	1750 00
,,	(కొత్తవి)	1450-00

మచిలీపట్నం దిII ముII కోర్టులో
ఓ. యస్ నెం 745/74
ఇ. పి నెం 261/80

కూనప్పరెడ్డి సౌంబశివరావు —డి, హో,
వై యాకోబు వగైరా —జె డీ లు

పై చెంబున ఈ క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని తే 23 3.1987 ది ఉదయం 10 గంటలకు లగాయతు పైకోర్టు వారివల్ల వేలం వేయబడును.

-ఆస్తి షెడ్యూలు-

కృష్ణా డిII బందరు సబ్ డిII బలాబా బందరు ముస్తాఖాన్ పేటలోని డోర్ నెంబరు 30/539 గల ఇల్లు స్థలము దీని హద్దులు—

(తూ) బందరు ఫోర్టురోడ్డు (ద) కోట్ల దాసు ఇల్లు స్థలం. (ప) కె కాంతమ్మ ఇల్లు స్థలం, (ఉ) సోమాలత్తివ ప్రేమానందం ఇల్లు స్థలం.

ఈ హద్దుల మధ్య చ. గ. 226 ల స్థలంలోని పెంకు ఇటుకల గోడలమీద జమ్ముగడ్డి ఇల్లు, ఇంటికి సంబంధించిన తలుపులు దర్వాజాలు వగైరా.

విమ్మకు : రూ 5000-00
అమినా : రూ 6000-00
-కురగా వెంకటరామారావు,-న్యాయవాది

టెండరు ప్రకటన

నెల్లూరు మండలము వావాయందరెడ్డి పేట గ్రామ పంచాయతీకి 31-3-88 తేది వరకు 4 అడుగుల ట్యూబులైట్లు 40 W ట్రాన్స్‌ఫర్, సీలింగ్ రూజాక్, కేపాసి., హెచ్ ఎం జి., జి. ఐ పి చౌకులు స్టార్టర్లు హోల్డర్లు ఫ్యూజులు వగైరా వివిధాగములు మరియు గొట్టపుబావులకు అవసరమగు విడి భాగములు దఫాలవారిగ సరఫరా చేయుటకు గాను టెండరు ధరావత్తు రు 25-00 లు చెల్లించిన వారినుండి 24-3-87 తేది మధ్యాహ్నం 12 గంటలలోపల టెండర్లు ఆహ్వానించబడుచున్నవి. అదే రోజు మధ్యాహ్నం గం 12-30 లకు పైన హాజరైన టెండరుదార్ల సమక్షమున టెండర్లు పరిశీలించబడును.

పముజుల సుబ్బారావు-సర్పంచ్.

వార్డులు

(9వ పేజీ తరువాయి)

28

[illegible]

29

[illegible]

30

[illegible]

31

[illegible]

32

[illegible]

33

[illegible]

34

[illegible]

35

[illegible]

36

[illegible]

37

[illegible]

38

[illegible]

39

[illegible]

40

[illegible]

41

[illegible]

42

[illegible]

43

[illegible]

44

[illegible] ★

ఫేర్మోజా

(8 వ పేజీ తరువాయి)

[illegible]

కావలి మునిసిపాలిటీ

[illegible]

గూడూరు మునిసిపాలిటీ

[illegible] ★

జె. కె. రెడ్డి

(7 వ పేజీ తరువాయి)

[illegible]

—మా ప్ర.

మెజారిటీ వార్డులు కాంగ్రెస్‌కే దత్తమౌతాయా!

నెల్లూరు మునిసిపాలిటీలోని 44 వార్డుల ఎన్నికల రివ్యూ విశదీకరించటం అతిపెద్ద కష్టము కూడా. కొత్తలో వార్డుల సంఖ్య ఒక్కసారి 38 నుండి 44 కి పెరిగింది. కొత్త కొత్త ప్రాంతాలు వచ్చి కలిశాయి. వార్డుల పునర్వ్యవస్థీకరణ నిజంగా ఎందుకు జరిగిందో ఎవరికీ తెలియదు. అది కారణం లేని మ్యాజిక్ పైన గందరగోళమే వార్డుల పునర్వ్యవస్థీకరణ అయింది.

దానికి తోడు కొన్ని వర్గం కూడా పార్టీ టిక్కెట్లు పెట్టటంతో, ఆయా ప్రాంతాలంతో పరిచయం లేని వ్యక్తులు కొందరు, నాయకుల కనుసన్నలలో మెలిగేవారు అభ్యర్థులై పోయారు. ఈ రెండు పార్టీల లోనూ ముఖ్యమైన భాగం కొత్తముఖాలే! మునిసిపల్ ఓటర్లకు దాదాపు తెలియని వారు పైకెక్కి అభ్యర్థులైనారు. మహిళా అభ్యర్థినులలో చిరపరిచితులు కూడా లేని వారున్నారంటే ఆశ్చర్యంలేదు.

పెద్దపెద్ద అభ్యర్థుల పేర్లన్నీ తెలుసు కానేకాగానే పోలింగుకేసి వచ్చేసింది. ఏ ఎన్నికకూ ఇంత స్వల్పవ్యవధి వుండలేదేమో! ఈ పరిస్థితులలో వార్డువారీ అభ్యర్థుల జయాపజయాలు చర్చించటమంటే సాహసోపక్రమంగానే కన్పిస్తుంది. అయినా ఊహాగానపరంగా అందిన వివరాలు ఆధారం చేసుకొని కేవలమాత్రంగా సమీక్ష ఇస్తున్నాము. ఇది సమగ్రము కాదు. పూర్తిగా వాస్తవము అయ్యే అవకాశం లేదని మాత్రం గుర్తుంచుకోండి!

1

పోటీ కాంగ్రెసు పొంనమిత్ర అభ్యర్థుల మధ్యనే వుంటుందని అంటున్నా కాని ఇద్దరికి ప్రజలలో మంచిపేరు లేదు. తెలుగుదేశం అభ్యర్థి రెండుకోట్ల మధ్య వేగదూతలని పలికినా, దాపుదప్పి బయటపడినా ఆశ్చర్యంలేదు.

2

అంతా పేదల బస్తీ! కిసాన్‌నగర్, బోడిగాడి తోటలలో కాంగ్రెసుకు మంచి పట్టువుంది; పైగా పోటీలో వుండేది సి.పి.ఎం. అభ్యర్థి బలహీనుడైనా కాంగ్రెసే మిగులు తేల్తుందని ఊహ.

3

కాంగ్రెసు అభ్యర్థి పుండి ప్రంటి ఐరిస్తీ చెప్పలేము గాని, పోటీ తేలపోవటం, మాజీ కౌన్సిలర్ గా మంచి పేరుండటం తెలుగుదేశం, శ్రీమతి ఆంపాటి దశరథ కుమారికి అనుకూలతను సృష్టించాయి. సర్కార్ వేయుచ్చు భార్యపేర పోటీ చేసి తరఫున కోరాడుకూంది.

4, 5

రెండు వార్డులలో, రెండు పార్టీల అభ్యర్థులూ కొత్తవారే! 'పెర్మల' కుటుంబీకులకు పలుకుబడి వున్న వార్డులివి. వాసికూడా కలిసివస్తే కాంగ్రెసు బలం

—కొరవ 8 వ పేజీలో

నెల్లూరు మునిసిపాలిటీ

★

వార్డులవారీ రివ్యూ

ఐతే ఫలితం వారికే అనుకూలంగావాలి. తారుమారైతే మాకు సంబంధంలేదండోయ్!

6

వై. టి. నాయుడుకు అన్యాయం జరిగిందన్న అసంతృప్తి కాంగ్రెసు కార్యకర్తలలో బలంగావుంది. నెల్లూరు రంగా మాదేకని ప్రగల్భాలుపల్కి సీటు తెచ్చుకున్న పేరూరి నరసింహులు ఇప్పుడు నా ఒక్కడివల్ల కాదుబాబోయ్ అంటున్నారట. అయితే తెలుగుదేశం అభ్యర్థి అంత మెరుగైనవాడేమీ కాదంటారు. వై. టి. నాయుడు పెద్దమనసు చేసుకుంటే ఇది కాంగ్రెసుకే గ్యారంటీ: పాదర్తి ముత్యాలశెట్టిగారు ఈసారి 'కమలం' చేతపట్టారు. ప్రతంచెదిరినా ఫరవాలేదనే జనవాక్యం.

7

సి.పి.ఎం. అభ్యర్థి చాలా బలహీనుడు. అట్లని కాంగ్రెసు అభ్యర్థి గొప్పవాడని లేముగాని, మార్క్సిస్టులపై వ్యతిరేకత అతన్ని గెల్పిస్తుందట మన్నారు. మాల కొండారెడ్డి లేనిలోటు మార్క్సిస్టులకు ఇప్పుడు బాగా కన్పిస్తున్నట్టుంది.

8

మహిళావార్డు- పార్టీల బలమేతప్ప, అభ్యర్థినులను పట్టించుకునే వారేరీ.

9

అనరల్ సీటులో స్త్రీని నిలబెట్టింది కాంగ్రెసు అయినా ఆ పార్టీకే అనుకూలమని జనవాక్యం.

10

ఐక్యంగా కాంగ్రెస్ గాలి వీస్తున్నదని వార్త.

ఐదు వార్డులూ
ఐ కాంగ్రెస్‌వే!

11, 12, 13, 14, 15 వార్డులలో కాంగ్రెస్ పని చాలా సులభంగా వుంటుందని అంటున్నా. చివరి నాలుగింటిలో పోటీ సి. పి. ఎం. తో! ఒక్క 13 వార్డులో మాత్రం పోటీ రంజుగా వున్నట్టుంది. మార్క్సిస్టులకు కాస్తో కూస్తో బలంవున్న వార్డు ఇది.

16

కాంగ్రెస్‌కు ఖాయమనుకునే వార్డులో ఇది మొదటిది. అభ్యర్థి లక్ష్మయ్య కావటంతో అతనితోటి హరిజనవాడ మొత్తం అతనికే చేస్తున్నట్టుంది.

17

కమ్యూనిస్టుకుటుంబీకురాలైన శ్రీమతి చిపుకుల సహన, పచ్చి కమ్యూనిస్టు అయిన శ్రీమతి అరిగెల అంజమ్మను ఢీకొంటున్నారు. శ్రీమతి సహన ఒక కమ్యూనిస్టు కూతురు, మరొక కమ్యూనిస్టు కోడలు; ఆమెకు కాంగ్రెసు టిక్కెటివ్వటంలోని అంతర్యం, అంగీకారం హేతువేమిటో అంతుచిక్కటంలేదు.

18

ఇది స్త్రీల వార్డే. విజయావకాశం తెలివితో అంతుచిక్కటంలేదు.

19

గిరిజనవార్డు తెలుగుదేశం అభ్యర్థి శ్రీ పోతురాజు పెంచలయ్యకు ఒక తరుణి సి. పి. ఐ. సుబ్బన్న గట్టి పోటీ ఇస్తున్నారు.

20

అభ్యర్థులు అత్యధిక సంఖ్యాబలంలో ప్రత్యేక వ్యక్తి సి.పి.ఎం. నిలబెట్టింది; భక్తవత్సలనగర్ వాసులంతా ఆశీర్వదిస్తారేమో!

21

అధికభాగం విద్యావంతులైన ఓటర్లే! కాంగ్రెసు అభ్యర్థి శ్రీ వేలూరు సుధాకరరెడ్డికి వార్డులోవున్న పరిచయం ఇప్పుడు బాగా ఉపకరిస్తున్నది. ప్రత్యర్థి తెలుగు సంఘాలు విప్పుతున్నారట. వారి ప్రభావమెట్లావుంటుందో మరి!

22

మామూలుగా అయితే దేశం అభ్యర్థి వరసింహులుగారికి అనుమానం వుండకూడదు; కాని పరిస్థితి అంత సుకరంగా వున్నట్టులేదు.

23

కాంగ్రెస్ అభ్యర్థికి, కాంగ్రెసు తిరుగుబాటు అభ్యర్థుల నుండే ప్రతిఘటన ఎదురౌతున్నదట! మధ్యలో తెలుగుదేశం కొట్టుకొనిపోయినా వింతలేదు.

24

తెలుగుదేశం ఖాయమని ఊరేగెత్తేపదుపు. కె. వి. రాఘవరెడ్డి అంత పేరున్నవాడని కాదుకాని, కాంగ్రెస్ అభ్యర్థి మరీ అర్భకుడు.

25

గతలో చేసినపాపాలు కట్టికుడిపి వుంటే మాజీ కౌన్సిలర్ భాస్కరరామిరెడ్డి గెల్చినట్టే!

26

కాంగ్రెస్ అభ్యర్థి రావపూడి అర్చయ్య మాజీ కౌన్సిలర్ కావటం పెద్దఆసరాత. 27 వార్డు ఏమికానున్నదో మాకు అంతుపట్టలేదు.

—కొరవ 8 వ పేజీలో

నెల్లూరు జిల్లా కోర్టులో
T. A. No. 1/86

చిట్యాల నాగయ్య —అప్పిలెంటు
1) రాచపూటి వెంకటస్వామి, 2) రాచపూటి క్రిష్ణయ్య, 3) రాచపూటి సత్యనారాయణ 4) రాచపూటి వెంకటేశ్వర్లు, 5) రాచపూటి చినవెంకటేశ్వర్లు, 6) రాచపూటి శేషయ్య. సా॥ వెంకటంపేట, కొత్తూరు మండలం, నెల్లూరు జిల్లా.
—రెస్పాండెంట్లు

అనువాదికి- నోటీసు-

పై నెంబరు అప్పీలులో మీకుగల ఆక్షేపణలకు 19-3-87 తేదిన పగలు 10 గంటలకు పై కోర్టులో హాజరై తెలుపుకోవలసినది. లేనియెడల మీ గైరుహాజరీ మీదట తీర్మానించబడును.

—ఎస్. వి. శర్మ,
వాదిపక్షపు ప్లీడరు

జనరల్ నోటీసు

ఈ క్రింద కనబరచిన షెడ్యూలు ఆస్తిని ... రామేశ్వరమ్మగారికి అమె తేది 7-7-1968 తేదిన సెటిల్‌మెంటు ద్వారా వ్రాసి ఇచ్చినారు, సదరు ఆస్తిని అమె తేది 11-2-1965 ... వద్ద కొనుగోలు చేసియున్నారు. సెటిల్‌మెంట్ తరువాత అమె స్వాధీనములో సదరు స్థలంలో ఇంటి కట్టుకొనినది అమెయున్నారు ... తేది 27-12-1986 తేదిన నా క్లైంట్ 1) శ్రీ ... 2) ... గారలు ... కొనుగోలు చేయున్నారు. ఇందుకు ఎవరికైనా ఆక్షేపణలున్నచో ఒక వారం దినములలోగా తెలియపరచ వలసినదిగా కోరడమైనది.

షెడ్యూలు- నెల్లూరు మునిసిపల్ ఏరియా, వార్డు నెం 21. డోరు నెం 26. అసెస్‌మెంట్ నెం 21660 రు.

—మొగిలి లీలామోహన,
3 3.87 అడ్వకేట్

జమీన్ రైతు చందా
సంవత్సర చందా 50.00
ఆరునెలలకు 26.00
విడి ప్రతి ఒక్క రూపాయి.

బందరు ప్రి॥ డి॥ ము॥ కోర్టులో
ఇ. పి. నెం 107/82
ఓ. ఎస్. నెం 529/76

గ్రామపంచాయతి రుద్రవరం
—డి. హెచ్. ఆర్
గుమ్మడి చినకోటయ్య —జె. డి. ఆర్.

ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తిని ఈ నెంబరు డిక్రీ జారీక్రింద 13-4-87 తేది ఉదయం గం 10-30 ని.ల నుండి పై కోర్టువారిచే వేలం వేయబడును అని తెలియజేయడమైనది.

షెడ్యూలు: కృష్ణాజిల్లా బందరు తా. రుద్రవరం గ్రామములో వున్న టువంటిన్నీ యీ నెంబరు జె. డి. ఆర్. కు సంపూర్ణ స్వాధీన హక్కు భుక్తములలో వున్నటువంటిన్నీ వేలం కావలసిన ఆస్తి వివరం:

పంచాయతి డోర్. నెం. 1/ఎ, 67 గల దాబా ఇల్లుకు హద్దులు:
తూర్పు) రాపూరి సుబ్బారావు ఇల్లు
దక్షిణం) పాతపాటి వీరాస్వామి
పడమర) పంచాయితీ రోడ్డు
ఉత్తరం) గుమ్మడి రాచమ్మ
యీ హద్దుల మధ్యనున్నదైన 0-05 టు 235 చ॥గ॥ లలో వున్న దాబాఇల్లు అందలి యావద్విస్త సామానులతోసహా

డిక్రీహోల్డరు కిమ్మత్తు రు 2500/-
ఇమీనా కిమ్మత్తు రు 3000/-

N. B:- E. C. దాఖలా అన్యాక్రాంతములు ఏమియును లేవు.

—చిత్రపు సీతారామయ్య, అడ్వకేటు.

బందరు డి॥ ము॥ కోర్టులో
O. S. 399/80 E. P. 155/85

నుల్విశెట్టి అనసూయ —డి. హెచ్ ఆర్.
కుమ్మల శేషగిరిరావు —జె డి ఆర్.

పై నెంబరు జె డి, ఆర్. బాబుకు ఈ దిగువ షెడ్యూలు ఆస్తి 23-3-87 తేదిన పై కోర్టువారిచేత వేలంవేయబడును.

-వేలం వేయబడు ఆస్తి వివరం-

కృష్ణా డి॥ బంటుమిల్లి సబురిజిస్ట్రారు వారి ... ములపర్రు గ్రామంలో యున్నటువంటిన్నీ జె డి. ఆర్. కు హక్కు భుక్తములు కలిగినటువంటిన్నీ ఈ నెంబరు డిక్రీ జారీక్రింద జప్తు అయి నటువంటిన్నీ వేలం కావలసిన ఆస్తి వివరం-

ఆర్. ఎస్. నెం 333/1 యు 1-82 సెంట్లు శేరీమాగాణి భూమి. పూరా నంబరు అయినందున హద్దులు ఇవ్వలేదు

డి.హెచ్.ఆర్.కిమ్మతు: రు 10000/-
ఇమీనా కిమ్మతు: రు 38400/-

ఇ. సి. దాఖలా 1వ ఎంట్రి షెడ్యూలు ఆస్తి, ఇతర ఆస్తి కలిపి 22-10-79 తేదిన ప్రతివాది రు 2000/- లకు ... వ్యవసాయాభివృద్ధి బ్యాంకు లిమిటెడ్ వారికి తనఖా యున్నది. లోబడి వేలం కావలెను.

ఇ. సి. దాఖలా 2వ ఎంట్రి షెడ్యూలు ఆస్తి ఇతర ఆస్తి కలిపి 16-6-83 తేదిన రు 65000/- లకు ప్రతివాది ... పి ఏ సి బ్యాంకు వారికి తనఖా ఉన్నది సదరు తనఖాలో ... బాకీ రు 43381-64 లకు లోబడి వేలం కావలెను

—జె వి కె. గుణ్ణారం
డి హెచ్ ఆర్ తరఫు అడ్వకేటు

చాన్నాళ్ల తర్వాత బాపు, రమణల చిత్రం

కళ్యాణతాంబూలం

చిత్ర సమీక్ష

❖ ❖ ❖

సి. నారాయణరావు

'కళకళ్ళ ... కళ్యాణ తాంబూలం మనస్సుము'

కలిస్తే కళ్యాణతాంబూలం అంటూ సాగే గీతాల సారళాన్ని వింపి తనదైన ప్రత్యేక 'శైలి' కథనంతో ... ప్రయోగం చేశారు 'బాపు' దర్శకుడిగా కళ్యాణ తాంబూలం చిత్రంలో! సన్నివేశాన్ని చిత్రించడంలో, తన భావాల్ని మనోజ్ఞంగా ప్రతిష్ఠించడంలో బాపురే' అనిపించారనిపిస్తుంది. ముళ్ళపూడి రాసిన ఈ చిత్రకథ కంటే కథానువాదం ... సాగి ప్రేక్షకులకి తృప్తి నిస్తుంది.

ధనమదంతో విచ్చలవిడిగా తిరిగే 'రాజా' కళ్ళు తెరిపించడంతో ఆతడే ప్రాధేయపడి రాణిని వివాహం చేసుకోవడం, రాజా గతజీవితాన్ని ఆధారం కష్టాల ఊబినుంచి ఆమె రాజాను బయట పడవేసేందుకు రూపిస్తుంది ... అందరికీ అంగీకార యోగ్యమయ్యే దన్పిస్తుంది.

రాజా, రాణిల మధ్య ఎడబాటును ఏర్పరచిన సన్నివేశం మాత్రం కథాను గుణంగా అమరింది. అలాగే వాళ్ళిద్దరి కలయికతో ముగించిన పతాక సన్నివేశం, ఒకరికొకరు వశ్చాత్తాపపడుకున్న విధానం. బాబు ముద్దుముద్దు మాటలు అన్నీ సహజంగా బాపు తన ప్రత్యేకత వింపి చిత్రించడంలో కృతకృత్యుడయ్యాడని చెప్పాలి.

అయితే 'జానీ' (బాబు) మాటల్లో చేసుకొని ఆయన బాప వారిద్దరిమధ్య కలతలు సృష్టించడం, తప్పు తెలుసుకున్న వాళ్ళిద్దరి పునస్సమాగమం, ఈ కళ్యాణ తాంబూలం.

భార్యాభర్తల బంధం విడదీయలేనిదని, అభిప్రాయభేదాలు అడ్డుపడలేవని చెప్పాలనే ప్రయత్నంతో మంచికథ ఎంచుకున్నా, దర్శకుడు తనదైన శైలిలో వినోదాత్మకంగా మలిచారు. ఇందులో సందేశం, చెట్టుకింద ... పాటలాంటివి లేక పోయినా అహ్లాదకరమైన వాతావరణంలో ... అందిస్తుంది చిత్రం!

ఈమధ్య పుంఖానుపుంఖాలుగా విడుదలవుతున్న మాస్ చిత్రాల ఒరవడికి, అశ్లీలత, అసభ్యతలకు అతి దూరంగా, కుటుంబ చిత్రంగా రూపొందించడంలో బాపు రమణలు అభినందనీయులయ్యారు!

రాజా బతకగుంటలో (... తెలియని) ఇరుక్కుపోవడాన్ని రాణి క్షమించే గుణంతో, తనను నాశనం చేసినా, వెలితి ... సృష్టిక ... పించి కొంచెం విసుగు ధ్వనిస్తుంది. అగ్రత జాగ్రత్త వహించివుంటే చిత్రం మరింత హృద్యంగా రూపొంద గల్గేది! రాజకీయ ఉపన్యాసాల పాత్ర ఎందుకైనా అద్భుతంగా సృష్టించబడిందో, కుర్రో కుర్రో ... అనవసరమైన అర్భాటంచేశారు.

రాణి, రాజాతండ్రిని కలిసి బాధపించినప్పుడు, రాజా రాణిని ఎడబాటు తర్వాత ప్రథమంగా కలుసుకున్నప్పుడు సన్నివేశాల చిత్రీకరణ మహోన్నతంగా సాగిందనిపిస్తుంది.

రాణిగా విజయశాంతి, విభిన్నమైన పాత్రలో చక్కగా నటించింది కళ్ళతో భావాలు పలికించే ... పాత్రలో ఆమె తన ప్రతిభను చాటుకొంది! రాజాగా కోథన్ నటన మామూలే! గుమ్మడి, శరత్ బాబు, వేణు తమపాత్రల పరిధుల్లో చక్కగా నటించగల్గారు. ... ముగ్ధ మోహన సౌందర్యం ప్రదర్శించడం తప్ప నటనకు అవకాశం లేకుండా పోయింది. చిట్టిబాబు తనస్వరంతో ప్రేక్షకుల్ని కలవరపెట్టి బాధిస్తాడీచిత్రంలో! ★

విజయశాంతి



"మకుటంలేని మహారాజు"లో కృష్ణ, శ్రీదేవి

చిత్రాలసంఖ్య తగ్గనిదే పరిశ్రమ బాగుపడదు

కొత్త నటీనటులతో చిత్రం తీద్దామంటే కొనుగోలుదారులు ముందుకు రావటం లేదు. పోనీ, పాతవారితో తీద్దామంటే వాళ్ళంతా రేట్లు పెంచేస్తున్నారు. వీళ్ళతో చిత్రాలు తీస్తే నిర్మాణ వ్యయం విపరీతంగా పెరిగిపోతుంది. ఎక్కువరేటిచ్చి చిత్రం కొనడానికి కొనుగోలుదారులు సిద్ధంగా లేరు.

రెండుమూడేళ్ళ క్రితంకన్నా ఇప్పుడు చిత్రనిర్మాణం షుమారు రెండింతలు పెరిగింది. కథల్లో వెరైటీ కొరవడింది.

> సినిమా
> ★
> మా మద్రాసు
> సినీ విలేఖరి

భారీ సెట్టింగులు, ఔట్‌డోరు షూటింగులు వగైరా హంగులతో చిత్రాన్ని తీయవలసి వస్తోంది.

అతే, కొనుగోలుదారుల వివరణ మరో విధంగావుంది అసలు విషయంలేకుండా లేనిపోని హంగులతో మమ్మల్ని ఆకట్టుకోవాలని చూస్తున్నారు నిర్మాతలు. సెట్టింగులు, ఔట్‌డోర్ షూటింగుల విషయంలో చూపించేంతటి శ్రద్ధ కథ విషయాలలో చూపించడంలేదు. అనేక సందర్భాలలో రాజీపడి, ఏదో ఒకవిధంగా కిట్టించి మానెత్తిన పడేస్తున్నారు. నేడు ఆచిత్రాన్ని ప్రేక్షకులు ఆదరిస్తారోలేదో మాకే తెలియకుండావుంది. ఈ పరిస్థితిలో మా జాగ్రత్తలో మేము వుండాలిగదా-అంటున్నారు.

మొత్తంమీద ఇకపైన చిత్రనిర్మాణ వ్యయం తగ్గితేకాని, తెలుగు చిత్ర పరిశ్రమ మనుగడ దుస్సాధ్యం. సంవత్సరానికి మూడు నాలుగు చిత్రాలు తీయాలనుకునే నిర్మాత ఒకచిత్రం తీస్తేచాలు. ఇలా నిర్మాతలందరూ చిత్రాల సంఖ్య తగ్గిస్తే, నటీనటులకు చిక్కే అవకాశం తగ్గుతుంది. ఇలా క్రమక్రమంగా నటీనటుల పారితోషికాలను తగ్గించవచ్చు. తద్వారా క్రమంగా చిత్రనిర్మాణ వ్యయంకూడా తగ్గుతుంది అందరూ ఏకాగ్రతతో కృషి చేయవచ్చు, లేదా-ఒక కొనుగోలుదారుడు భావించినట్లు జాలి, జాలి మా సాలతర్వాత డబ్బు సంచులతోవచ్చే కొనుగోలుదారులసంఖ్య తగ్గవచ్చు.

ఇది అందరూ ఆలోచించి, సమయోచితమైన నిర్ణయం తీసుకోవలసిన విషయం:

"లలితకళాతోరణం"లో ఎన్. టి. ఆర్. చిత్రాలేనా

రామారావు అడుగులకు మడుగులొత్త

—కొరవ 13వ పేజీలో

సిండికేట్ బ్యాంక్ - చిట్టమూరుశాఖ నెల్లూరుజిల్లా.

బంగారు నగల వేలం

ఈ క్రింద పేర్కొనబడిన వ్యక్తులు మావద్ద బంగారునగలు తాకట్టు పెట్టి అప్పుతీసుకొనియున్నారు. పలుమార్లు ఉత్తరాలద్వారా, రిజిష్టరు నోటీసుల ద్వారా హెచ్చరించిననూ వారుగాని, వారి వారసులుగాని బాకీచెల్లించనందున ఈ బంగారు నగలు మా బ్యాంకు ఆవరణలో 10.4.1987 తేది శుక్రవారం ఉదయం 10 గంటలకు నిబంధనలప్రకారం బహిరంగముగా వేలమువేయబడును. ఇతర వివరములకు బ్యాంక్ పనిచేయువేళలందు సంప్రదించవచ్చును.

వ.నెం.	జె.ఎల్. ఖాతా నెం.	ఖాతాదారుని పేరు	బంగారంతూకం (గ్రాములలో)	అప్పు మొత్తం 31-12-86వరకు
1.	22/81	గుంజి జనార్ధన S/O చిన్నయ్య	1.90	353 25
2.	291/81	పి. వెంకటసుబ్బయ్య S/O జానకిరామయ్య	51.85	10022-65
3.	302/81	పి. పోలయ్య S/O వీరాస్వామి	2 50	462-65
4.	339/81	జి. రామయ్య S/O బుడ్డయ్య	18.20	3390-00
5.	342/81	బద్దిగ బాలయ్య S/O కాదెయ్య	14.20	2425 30
6.	360/81	నల్లపరెడ్డి బాలకృష్ణారెడ్డి S/O వెంకటకృష్ణారెడ్డి	6.45	1226-90
7.	362/81	కొమ్ము మునుస్వామి S/O రామయ్య	13.30	1588-65
8.	387/81	అంచలమాల పోలయ్య S/O పుట్టయ్య	3.50	405-25
9.	412/81	పి. వెంకటసుబ్బయ్య S/O సుబ్బయ్య	29.50	5418-20
10.	422/81	అందలమాల పోలయ్య S/O పుట్టయ్య	2.00	241-10
11.	439/81	జి. పెంచలయ్య S/O వెంకటయ్య	3.80	735-35
12.	458/81	గోసి చిన్నపెంచలయ్య S/O పెదపెంచలయ్య	3.95	561-65
13.	470/81	పి. వెంకటసుబ్బయ్య S/O సుబ్బయ్య	19.60	3237-45
14.	494/81	పి. బంగారయ్య S/O కోట పోలయ్య	7,40	1381-15
15.	594/81	ముత్తుకూరు పోలయ్య S/O అనదయ్య	4.00	625-30
16.	598/81	కొమ్ము మునుస్వామి S/O రామయ్య	6.70	802-40
17.	603/81	పి. రాఘవయ్య S/O ఆదెమ్మ	3.80	710-50
18.	607/81	Ch. వెంకటసుబ్బయ్య S/O జానకిరామయ్య	27.00	4783.55
19.	608/81	పి. వెంకటసుబ్బయ్య S/O సుబ్బయ్య	17.75	3156-45
20	649/81	షేక్ కాశీషా S/O ఖాదర్‌సాహెబ్	3.80	693-45
21.	658/81	వాకాటి వెంకటాచలంరెడ్డి S/O వెంకటసుబ్బారెడ్డి	15.00	2664-35
22.	675/81	ఎర్రబోతు వెంకటయ్య S/O వెంకటస్వామి	5 60	740-75
23.	772/81	పి. సుబ్బరాయులు S/O వెంకటసుబ్బయ్య	8.00	751-30
24.	802/81	జంగిటి వెంకటసుబ్బయ్య S/O పాపయ్య	4.00	730-40
25.	811/81	పి. సుబ్బరాయులు S/O వెంకటసుబ్బయ్య	29.75	4854-60
26.	28/82	పి. అచ్చమ్మ S/O వెంకటసుబ్బయ్య	7.20	1248-35
27.	149/82	పిట్టి వరంధామయ్య S/O రామయ్య	19 75	3339-00
28.	308/82	వి. ఆదిలక్ష్మమ్మ W/O ఆదిపినాయుడు	9.25	824-45
29.	353/82	వి. శ్రీనివాసులు S/O కృష్ణయ్య	37.00	5854-05
30.	367/82	షేక్ మస్తాన్ S/O కాశీషా	54.80	8017-35
31.	406/82	టి. అనసూయమ్మ W/O పోలయ్య	46.30	7190-75
32.	412/82	యం. రమణయ్య S/O రామయ్య	18.70	2908-55
33.	419/82	కె రాజయ్య S/O వీరరాఘవయ్య	32.00	4552-45
34.	456/82	సిహెచ్. వెంకటసుబ్బయ్య S/O జానకిరామయ్య	18.50	2838-25
35.	486/82	వి. రమణయ్య S/O కోటయ్య	5.30	683-45
36.	487/82	పి. దశరధరామయ్య S/O సుబ్బయ్య	39.20	5991-15
37.	488/82	డి. నాయుడురెడ్డి S/O గంగారెడ్డి	53,06	6586-45
38.	509/82	ఎర్రమూడి పరశురామయ్య S/O కోటయ్య	4 00	630-00
39.	512/82	ఎం రఘురామయ్య, S/O పాపయ్య	28 20	4300-70
40.	565/82	ఎం. రమణయ్య, S/O రామయ్య	36.85	5539-55
41.	568/82	నెలమల్లి పోలయ్య S/O చెంగయ్య	19.60	2961-00
42.	573/82	వేమసాని ఆదిలక్ష్మమ్మ W/O ఆదిపినాయుడు	18.50	2665-10
43.	584/82	రాచగొల్ల జనార్ధన S/O వెంకటయ్య	3.00	286-25
44.	595/82	శివలపూడి శ్రీనివాసులు S/O చంగయ్య	1.90	300-30
45.	608/82	డి. కోదండరామిరెడ్డి S/O రామసుబ్బారెడ్డి	11.40	1710-85
46.	616/82	కారం చిన్నస్వామి S/O రామయ్య	63.20	7624-55
47.	625/82	గుణపర్తి చెంగమ్మ S/O రామానాయుడు	31.50	4664 60
48.	645/82	రాచగొల్ల జనార్ధన S/O వెంకటయ్య	5.15	482-30
49.	673/82	చెన్నారెడ్డి రమణారెడ్డి S/O లక్ష్మణరెడ్డి	6.00	672-90
50.	685/82	కె బలరామానాయుడు S/O పిచ్చయ్యనాయుడు	5.00	751-35
51.	687/82	అలం మధుసూదనరావు S/O రంగయ్య	7.00	1042-80
52.	693/82	వి రత్నయ్యనాయుడు S/O బత్తినాయుడు	20.20	2966-70
53	735/82	కె చిన్నగురవయ్య S/O కర్ణయ్య	7.65	1124-80
54.	791/82	వై వెంకురామయ్య S/O అచ్చయ్య	3.10	459-25
55	17/83	ఓ. పిల్లయ్య S/O అంకలయ్య	3 25	470-70

గమనిక : 1) వేలం తేదిని పొడిగించుటకుగాని, రద్దుచేయుటకుగాని బ్యాంకువారికి పూర్తిహక్కులు కలవు. 2) వేలంలో పాల్గొనువారు ముందుగా రూ 500 లు డిపాజిట్ చేయవలెను, 3) వేలంలో పాడినవారు మొత్తం సొమ్మును వెంటనే చెల్లించి నగలు స్వాధీనము చేసికొనవలెను, 4) వేలం షరతులు మార్చుటకు బ్యాంకువారికి పూర్తి అధికారము కలదు

—మేనేజరు, సిండికేట్ బ్యాంక్.

శివారెడ్డి పద్యాలు

జె. కె. రెడ్డి

ఐదేళ్ళ కాంగిరేసు అత్యున్నత కుర్చీల
ఏడాది హస్తమెరుపులు
నీ ప్రాప్తి కేవు నేదేలే వరిపత్తు
నేడే నేడే తిరుగుతేరు అక్క!

టి. రామ్మ

కోష్టాపు మండలానికి
యూరొప్తి చిన్న పెద్ద నిసుగెలిపిస్తే
కోష్టాపు నష్టలోకము
కాపలింపేందీ యింతకంటే రామ్మా?

పైసికిలు

ఎచ్చి పిచ్చికవిని ఏదేరొ త్రాసాను
పారంభకాను పత్రికల్లో
వార్తా తక వెల్లి వైస్కిలు! యూపైన
ఎల్లరారటి పేరవెల్లమొకటి!

గట్టుకెక్కినోరు చుట్టాలుగాలోరు,
ఎన్నికల్లో డెల్పరిన్నవారు
కాపివారుగారు, కవనీకు మైనోటి
రాష్ట్రపాపు పేట దగ్గరోటి!

ఈసారి ఎన్నికలకి
నామతు ఫుంటారొకటా తప్పేటోట్ప
బ్రాగా, అభరిధానిన్నది
తైసికిలు, కాంగిరెంటొకోనియూమా

పురిటిమంచమంటె పుట్టింది కాంగ్రెసు
అంటువ్యాధి ఎన్నొ కొసరాలు
పుట్టుకున్న తిన్న పోల కోలుకురోబ
పెరగకుంది రంది పెద్దదైంది!

బి. జె. పి.

బెట్టగాడు కవిరి పిజపి నీకంటి
అరవరానిభక్తి అంకెపరకు
విజయు, కాని కాంగి విట్టారున్నిగిడిపై
దెబ్బతింటె మాత్ర కేళములుకు!

కాంగ్రెస్‌గాలి

(మొదటిపేజీకొరవ)

రిందనే లెక్క అని శ్రీ వెంగళరావు ఒక సందర్భంలో చెప్పారు. అది ముందు జాగ్రత్తకోసం చెప్పిన మాటగా భావించవచ్చు కాని ఆయన చెప్పినంత తేలికగా తేలిపోయే సమస్య కాదు ఇది. ఈ ఎన్నికలలో ఓడిపోతే ఏమి జరుగుతుంది? కాంగ్రెస్‌కు నరువుపోతుంది. భవిష్యత్తు శూన్యం అవుతుంది కాని వెంగళరావుకు మాత్రం ఏదో ఒక పదవి పోవడంఖాయం, అసలు ఆ పరిస్థితిని ఆయన రానివ్వకపోవచ్చు పి సి సి. అధ్యక్ష పదవికి ఆయన ముందుగానే రాజీనామాను సమర్పించవచ్చు మరి తెలుగుదేశం ఓడిపోతే? అంటె మెజారిటీ స్థానాలుకూడా రాకపోతే? తెలుగుదేశం ప్రభుత్వం మనగలదా? రామారావు పరిపాలన సాగింతగలరా? కాంగ్రెసు ధాటిని తట్టుకోగలరా? అసలు పార్టీలోనే ఆయన పలుకుబడి నిలబడుతుందా? పార్టీని శాసనసభ్యులను ఆయన అదుపు చేయగలరా? అసెంబ్లీని రద్దుచేస్తారా? ఇత్యాది ప్రశ్నలు పెక్కు తలయెత్తుతున్నాయి. ఎన్నికల ఫలితాలు రాకుండానే ఇంతదూరం వెళ్ళి ఆలోచించడం కొందరికి అనవసరంగా, దూరాలోచనగా అనిపించవచ్చునేమో గాని ఇలా దూరంగాకూడా ఆలోచించడం రాజకీయాలలో అనివార్యం. పైగా జయాపజయాలు మరీ దూరంలోలేవు. ఇంకొన్ని రోజులు, కొన్ని గంటలు మాత్రమే! తెలుగుదేశం ఓడితే రాష్ట్రంలో రాజకీయఅస్థిరత. ఒకవేళ గెలిచినా, తెలుగుదేశంలోను, పరిపాలనా పరంగానూ రామారావును పట్టుకోవడం కష్టం. పెద్దఎత్తున మంత్రిమండలి పునర్వ్యవస్థీకరణ, పరిపాలనాయంత్రాంగం పునర్వ్యవస్థీకరణలకై ఆయన ఉవ్విళ్ళూరుతున్నారు, ఎన్నికల ఫలితాలు అనుకూలంగా రావడమే తరువాయి. ఆయన దానికార్యక్రమాలు సిద్ధంగా పెట్టుకున్నారు. ఆ భయంతోనే తెలుగుదేశంకు 600 మండలాలకు మించి రాకుండాపుంటే స్థిమితంగా వుంటుందని, రామారావు వెంకటేగకుండా వుంటారని ఆ పార్టీలోని నాయకులే పలువురు కోరుకుంటున్నారు.

★

సంచాంగం

మార్చి తిథులు

14 శని చతుర్దశి సా. 5-52 గం. వ.
15 ఆది పూర్ణిమ సా. 6-28 గం. వ.
16 సోమ బహుళ పాడ్యమి సా. 6-26 గం. వ.
17 మంగళ విదియ సా. 6-15 గం.వ.
18 బుధ తదియ సా. 5-18 గం. వ.
19 గురు చవితి సా. 4-02 గం. వ.
20 శుక్ర పంచమి తె. 2-13 గం. వ.

—రెమ్మగడ్డ వెంకటేశ్వరశాస్త్రి



• నిర్యాణము •

గూడూరు ప్రముఖ మైకా వ్యాపారస్తుడు, నిర్వివాదస్తుడు
ఎ. ఎస్. రెడ్డి అండ్ కజిన్ కంపెనీ కర్త

నెలబల్లి సుందరరామరెడ్డిగారు

(N. S. REDDY)

6-3-87 తేది శుక్రవారం పరమపదించారు

వారి ఉత్తరక్రియలు

20-3-87 తేది శుక్రవారం రాత్రి శిలాప్రతిష్ఠ

21-3-87 తేది శనివారం రేవు, బ్రాహ్మణవియ్యాలు

గూడూరు నరసింగరావుపేటలో మా స్వగృహమున జరుగును.

వారి ఆత్మకు భగవంతుని సన్నిధిలో చిరశాంతి కలగాలని ప్రార్థిస్తూ, మా ప్రగాఢ శ్రద్ధాంజలి ఘటిస్తున్నాము.

నెలబల్లి రమణమ్మ-భార్య
యల్లసిరి గోపాలరెడ్డి-అల్లుడు
,, రాజేశ్వరమ్మ-కుమార్తె

జనవాణి

(8 వ పేజీ తరువాత)

గల వ్యక్తి సింహపురి ప్రతిష్ఠ పెరగ వ్యక్తిని గెలిపించుకోవడం అవసరం.
-ఎం. లక్ష్మణకుమారరెడ్డి
హైదరాబాదు

తెలుగుదేశం ఎన్ని ముక్కలౌతుందో?

ఎన్టీరామారావు పరిపాలనలో అంగ్లిమలో ఎన్ని అక్షరాలుంటే అన్ని కాంగ్రెసు పార్టీలున్నాయని విమర్శిస్తుంటారు. పార్టీలో వ్యక్తిగత ప్రాబల్యం పెరిగిన తర్వాత చీలికలు రావడం తప్పనిసరి. పైగా కాంగ్రెసు ఒక తీవర్రి; పోయే వాళ్ళు పోతుంటారు; వచ్చేవాళ్ళు వస్తుంటారు.

కానీ 1982 లో పుట్టిన తెలుగుదేశం 84 మొదట్లో భగ్గిడి గోపాల్ 'అభ్యుదయ తెలుగుదేశం'గా, 1984 చివర్లో నాదెండ్ల గారి 'ప్రజాస్వామ్య తెలుగుదేశం'గా చీలిపోయింది. మూడేళ్ళలో మూడుముక్కలైన ఈపార్టీ కాంగ్రెసువలె 30 ఏళ్ళు బ్రతికివుంటే తెలుగులోని అక్షరాలన్ని ముక్కలౌతుందేమో! ఇది తెలిసి, ఎన్టీఆర్‌కి ఇంత కంఠశోష ఎందుకో....?

కావలి సిహెచ్. సురేష్‌బాబు.

నిజం ఒప్పుకున్నారు- అందుకు సంతోషం

రాష్ట్రంలో కాంగ్రెసు అధికారంలో లేకపోయినా, ఒట్టకరంగా చెప్పుకోదగిన బలం వుందికాబట్టి వారిని ఒంటరిగా ఎదుర్కోలేక తెలుగుదేశంతో పొత్తుపెట్టుకున్నామని సిపిఎం నాయకుడు లావు బాలగంగాధరరావు చెప్పడం సంతోషదాయకం. అధికారంలో లేనప్పటికి కాంగ్రెసు ఈనాటికీ ప్రజలలో ఎంత అభిమానం కల్గివుందో, అన్ని పార్టీలకంటే ఎంత సుస్థిరంగావుందో తెలుసుకోవడానికి ఈమాటే చాలు.

ఏ కారణంవల్లనో అధికారం కోల్పోయినప్పటికీ కాంగ్రెసు ప్రజలకు దూరం కాలేదు; కానీ మేరు పర్వతంవంటి కాంగ్రెస్‌ను ఢీకొని గడగడలాడించిన కమ్యూనిస్టుపార్టీ ఇప్పుడు ప్రజలలో గడ్డిపోచంత విలువకూడా నిల్పుకోలేక పోవడానికి కారణమేమిటి? అధికార దాహం, నాయకులు కార్యకర్తలలో అవిసీతి, మాటల బూటకం పెరిగిపోవడమే ఇందుకు కారణమన్నా, వారికి కోపం రాకూడదు.

కొత్తగా కాంగ్రెసుకు ఓటింగ్‌కు వారి లక్ష్యమైతే, అధికారంపైఆశ లేకుంటే తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు మద్దతు ఇచ్చి గెలిపించి వుండవలసింది. కమ్యూనిజం కలిగిన ఈ పార్టీకి తమ కార్యకర్తలందరినీ ఎటుకేస్తే అటు నడిపించగల్గిన నాయకులు ఎన్నికల్లో పోటీ చేయకుండానే తెలుగుదేశాన్ని సమర్థించే అవకాశం లేదా? అధికారం అనుభవించడమే వీరి పరమావధి కాబట్టి సీట్ల కోసం అమ్ముడుపోయి ప్రజలలో చులకనై పోయారంటే- అభాండం వేసినట్లవుతుందా?

ఏదిఏమైనా గెలుపు ఓటములు లెక్క చేయక, శత్రువు ఎంత బలవంతుడైనా స్వంతశక్తితో ఢీకొంటున్న కాంగ్రెసు పార్టీయే అందరికంటే మెరుగ్గా కన్పిస్తోంది.

ఇస్కపాళెం -దేవళ్ల రాధాకృష్ణారెడ్డి

సినిమా

(18 వ పేజీ తరువాత)

దంలో అగ్రతాంబూలం సమాచారశాఖ కమిషనర్ వి. పైడి లబ్ దే. ఈయన హైదరాబాద్‌లోని 'లలితకళాతోరణం'లో ప్రదర్శించడానికి ముఖ్యమంత్రి నటించిన చిత్రాలనే ఎన్నికచేస్తున్నారు. ముఖ్యంగా ప్రతి శని, ఆదివారాలలో ఎన్టీఆర్ చిత్రాలు తప్పనిసరిగా వుంటున్నాయట. శివరాత్రి జాగరణ సందర్భంగా ప్రదర్శింపబడిన మూడుచిత్రాలు కూడా ఆయన నటించినవే. పైడులకు స్వామిభక్తి వుంటే వుండవచ్చుగాక; అందుకని ఎన్టీఆర్ మెహర్బాని సంపాదించడంకోసం ఇలా ఆయన చిత్రాలనే ఎంపికచేసి, ఎంతోమంది ఆగ్రహానికి గురికావడమెందుకో!

ఫిలింనగర్ సొసైటీకి మోక్షమొచ్చింది!

ప్రముఖ నిర్మాత, సహజకవి మల్లెమాల సుందరరామిరెడ్డి కార్యదక్షుడు. తాను ఏభారం మోయవలసివచ్చినా చతురతతో ముందంజవేసి అందరి ప్రశంసలు అందుకుంటారు. ఇటీవలే ఈయన ఫిలింనగర్ హౌసింగ్ సొసైటీకి అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దీంతో ఎంతోకాలంగా వివాదంలో పడిపోయి ఆగిపోయిన సొసైటీ నిర్మాణ పనులకు ఒకరూపు వచ్చింది. ప్రభుత్వం అన్ని విధాలా తోడ్పడుతుందని, ఒక ఏడాది లోగా కనీసం వందగృహాలైనా నిర్మించబడతాయనీ ఎం. ఎస్. రెడ్డి తెలియజేశారు.

నెల్లూరీయుల చిత్రం పేరు ..ప్రైవేట్ మాస్టర్''

ఎన్. కృపాకరరెడ్డి శ్రీ కామాక్షి క్రియేషన్స్ బానర్‌లో నిర్మించిన "పరిచయం" చిత్రంపేరును "ప్రైవేట్ మాస్టర్" గా మార్చారు. ముక్కలవుతున్న మనవ రాళ్ళను క్రమశిక్షణలో పెంచాలనే లక్ష్యంతో ఓ తాత అయిష్టంగా ఆ బాధ్యతలు తీసుకుని వాళ్ళ అయిష్టానికి గురౌతాడు. ఫలితంగా ఆపిల్లలకు తాతప్రేమకు దూరమవుతారు. ఈపరిస్థితిలో ఓ యువకుడు ప్రైవేట్ మాస్టర్‌గా ఆఇంటిలోకి ప్రవేశించి, ఉద్రిక్తతను తగ్గించి పరిస్థితులను చక్కదిద్దుతాడు. ఇది హిందీలో గుల్జార్ రూపొందించిన "పరిచయ్'' ఆధారంగా తయారైంది. భాను చందర్, అమల, శరత్‌బాబు, సత్యనారాయణ, వీరభద్రరావు, పొట్టి ప్రసాద్, బెనర్జీ, డాక్టర్ శివప్రసాద్ బిందుఘోష్, జయలలిత, బాలతారలు హరి,రాజశేఖర్ రాజేష్, సీత నటించారు. ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఎస్. కృష్ణ ప్రసాద్‌రెడ్డి దర్శకత్వం: పి. ఎన్. రామచంద్రరావు. మార్చి ఆఖరున విడుదలవుతుంది.

హీరో కృష్ణ రూపొందించే "త్రిశంకు స్వర్గం''

"నాపేరే త్రిశంకుడు. మందలాధీశుడు'' అనంతరం హీరో కృష్ణ మరో సంచలన చిత్రానికి సన్నాహాలు చేస్తున్నారు దీనిపేరు "త్రిశంకు స్వర్గం'' ఇదికూడా వ్యంగ్యధోరణిలో నేటి కాలమాన పరిస్థితులను ప్రతిబింబించేచిత్రం.

ప్రతివార్డులో పేచీ

(4 వ పేజీ తరువాత)

యూత్ కాంగ్రెస్ జాబితావిషయంలో జరిగిన రగడ అందరికీ తెలిసిందే. వారు ఆరుగురూ ఇప్పుడు స్వతంత్రులుగా రంగంలో మిగిలిపోయారు. వీరేకాదు, స్వయానా సుబ్బారెడ్డి మనుషులుగానే పరిగణనపొంది, ఆయన అనుమతితోనే నామినేషన్లు వేసిన మరికొందరుకూడా విత్‌డ్రా చేసుకున్నట్టులేదు.

అసలు మునిసిపల్ అభ్యర్థుల ఎంపికకు పి సి సి ఆదేశిక సూత్రం ప్రకారం సెలక్షన్ కమిటీ సమావేశం జరగాలి. సమావేశం సంగతి దేవుడెరుగు, కనీసం ఆ సభ్యులతో మాటమాత్రం సంప్రదింపు కూడా జరిపినట్లులేదు. వ్యవధి లేకుండా 44 మంది అభ్యర్థులను ఎంపిక చేయవలసివచ్చినప్పుడు ఆ భారం మరికొంత మందితో కలసి పంచుకునివుంటే సుబ్బారెడ్డికి సులువుగావుండేది: పార్టీకి మేలు జరిగేది.

అయితే ఇంత గందరగోళం జరిగినప్పటికీ, 'దాసుడి తప్పులు దండంతో సరి' అన్నట్టు చంద్రయ్య మంచితనం, సంస్కారం పరిస్థితిని చక్కదిద్దేదానికి ఉపకరిస్తున్నాయి. కార్యకర్తలు కూడాసుబ్బారెడ్డిపై కోపంవున్నా, చంద్రయ్యకు అన్యాయం చేయలేకపోతున్నారు, చేయరుకూడా! కాంగ్రెసుకు గొప్ప అనుకూలత: అదృష్టం! ★

జమీన్‌రైతు చందా

సంవత్సరం చందా	రు. 50.00
ఆరు నెలలకు	26.00

యేసు- " పునరుద్ధానమును జీవమును నేనే : నాయందు విశ్వాసముంచువాడు చనిపోయినను బ్రతుకును"

యోహాను 11:26.

ఆదరణ కూటము

ప్రతుకునందు ప్రియులకు, 28-2-87 తేదీ నా భార్య

ఎలిజబెత్

ప్రభువునందు నిద్రించినది. 16-3-87 తేది సా. 5 గం.కు చింతారెడ్డిపాలెం(వెంకటాచలం) లోని మా స్వగృహమందు ఆదరణ కూటము జరుగును కాన తెలియ చేయుచున్నాము.

ఇట్లు,

పనికి జోసెఫ్ (కోదండం)

నెల్లూరు సబార్డినేటు జడ్జిగారి కోర్టులో

E. P. 50/84 O. S. 41/72

అన్నెం వెంకటసుబ్బయ్య -డి.హో.లు

1 బత్తిన మునిశేషారెడ్డి గైరాలు -జె.డి.లు

పైనె ఐకు డిక్రీ దారి రాజీకాగాను టకు డి హెచ్ ఆర్ ప్రతివాదులు పిటీషనుకై పెద్దలు రాజీలా ఆస్తిని పై కోర్టుదారి మొకటు 8-4-87 తేది ఉదయం 10 గం|| నుండి బహిరంగముగా వేలం వేయబడును పాటదారులు కోర్టుకు హాజరై పాడుకొనవచ్చును.

నెల్లూరుజిల్లా నెల్లూరు సబ్ డి|| డి|| యందలి నెల్లూరు సోమశేఖర పురములో చేరిన డి నం. 366, 366/ఎ, 366 బి/7. వార్డు నం. 16 గం ఆస్తికి హద్దులు :తూ) సేవత స్మారక సన్నిధి. ప) కర్ర మెంటు పోరంబోకు.ఉ) కృష్ణాపట్నం రోడ్డు

ఈ హద్దులలోని ము. 300 అంకణములు భాగిస్థలం (2006 700చ.మీ.)

డిక్రీహోల్డరు విలువ రు. 75 000/-

అమీనా విలువ రు. 60,000/-

మున్సిపల్ పన్నులు రు 35,726-36

శ్రీ వెంకటేశ్వర సినిమాహాలు వెనుక బిల్డింగ్ క్వార్టర్సు రెండు బుకింగ్ హౌసులు, టీ బంకులు, సోడా షాపు రూము, గ్రవ్మెంటు రూం కరెంటు ఫిటింగులు. ఫ్యాన్లు రెండు ప్రొజెక్టరు. సిల్వర్ స్క్రీను, 299 ఫస్టుకాను రిజర్వుడు సీట్లు. పై కట్ట సామానులు అడుగు స్థలంతో సహా పై మొత్తం 366 నంబరులో బిగింపబడి వున్న వి. డి.హో. విలువ రు. 1,34 225-00

అమీనా విలువ రు. 1,34,225-00

మున్సిపల్ బాకీ రు. 35.726/-

లోబడి వేలం వాయిదా 8-4-87

-K. V. SUBBA RAO
Advocate for DHR

నెల్లూరు ప్రి. డి, ము, కోర్టులో

O, P. Ne. 35 of 87

లేటు పినుపాటి వెంకట సత్యనారాయణ శర్మ యెస్టేటును విషయమై-

1 పినుపాటి వెంకటేశ్వర్లు 2 పినుపాటి సరోజనమ్మ -పిటిషనర్లు

ఈ నెంబరున పిటిషనర్లు. లేటు పినుపాటి వెంకటసత్యనారాయణశర్మకు రావలసిన పిటిషను పెద్దలు దాఖలు చాలుకొనుటకుగాను కోర్టువారిని Succession certificate గ్రాంటు చేయమని పై నెంబరు పిటిషను దాఖలు చేసి యున్నారు. కాన ఇందు విషయమై ఎవరికైన ఆక్షేపణలున్న యెడల 8-4 87 తేది పగలు 10 గం.కు పై కోర్టునందు హాజరై మిజగల ఆక్షేపణలనుతెలుపుకోవలసినది లేనియెడల కోర్టువారు కేసువిచారించి తీర్మానించబడును.

-యన్. శ్రీనివాసులురెడ్డి,
పిటిషనరు తరపు అడ్వకేట్.

బలాది లేహ్యం

బలానికి ఆరోగ్యానికి అద్భుతమైనది బలహీనత, గుండెదడ, ఆయాసము బ్లడ్ ప్రెషర్లను తగ్గించి శీఘ్రశక్తి, రక్తవృద్ధి, ధాతుపుష్టి బలము ను కలిగించును. 200 గ్రాముల సీసా రు. 20 లు. మావద్ద ఆయుర్వేద ఔషధములు లభించును. అన్ని మందులషాపులలో దొరకును. జనార్దన ఆయుర్వేద ఫార్మసి 4/607 ఆస్పత్రిసామీప్ పేట, నెల్లూరు

ఉత్తరక్రియలు

3-3-87 తేదీ ఉ 10-30 గం.కు మా తండ్రి గారు

ఎల్లకూరు శ్రీనివాసరావు

("జడ్జిమెంట్'' పత్రిక - సంపాదకులు) స్వర్గస్థులైనారు.

19-3-87 గురువారం, నెల్లూరు (వెపో ఫ్యాక్టరీ వెనుక) ఏ కె నగర్, హౌసింగ్ బోర్డు కాలని ఎల్. ఐ. జి, నెం 109, మా స్వగృహమునందు పెద్దకర్మ జరుగును కావున తెలియపరచడమైనది.

-ఎల్లకూరు వెంకటేశ్వర రావు

శ్రీ సాయిబాబా కమర్షియల్ కంపెనీ

సి. ఏ. యం. హైస్కూలు ఎదుట మూలాపేట - నెల్లూరు-3

సెకండ్ హ్యాండ్ ఇంటి ఫర్నిచర్సు

బీరువాలు, ఫ్యాన్లు ఎలక్ట్రికల్ వస్తువులు వాహనములు, టి. వి లు, ఫ్రిజ్‌లు మరియు ఇతరఫర్నిచర్లు, పాతభవనాల, మిషనరీటూల్సు మొ, వస్తువులు అమ్మదలచిన కొనదలచినవారు మా ఆఫీసు కంపెనీని సంప్రదించండి.

ప్రొ. -నెల్లూరు బుజ్జయ్య

కావలి డి|| ము|| కోర్టులో

E. P. 171/84

O. S. 513/80

మాదారపు వెంకటయ్య -డి.హో.

పట్టెగుంట మహాలక్ష్మమ్మ -జె.డి.లు

ఈ నెంబరున ఈ క్రింది పెద్దలు రాజీలా జె డి ల తాలూకు స్థిరాస్తి 23-3-87 తేదిన పగలు 10 గంటకు పై కోర్టులో బహిరంగముగా వేలం జరపబడును కావలసినవారు వేలంలో పాల్గొనవలసింది.

- పెద్దలు -

కావలి తాలూకా, కావలి సబ్‌రిజిస్ట్రారులో చేరిన కొత్తపల్లి గ్రామంలో జె. డి ల తాలూకు స్థిరాస్తి వివరం :

(1) నెం 169 కు పట్టా సర్వే 413 శిస్తుజాస్తి మాగాణి య 1-22½ టుకు హద్దులు- (తూ) చెన్నయ్య భూమి (ద) మాదారపు వెంకటయ్య భూమి (ప-ఉ) పొట్టిబోయిన ఆదిలక్ష్మమ్మ భూమి. ఈ హద్దులలోని య 1-22½ సెంట్లు.

డి హో క్రయం రు 5000-00

అమీనా క్రయం రు 7500-00

(2) నెం 249 కు పట్టా శిస్తుజాస్తి సర్వేనెం 287/5 కు య 2-52 టుకు హద్దులు- (తూ) కొండ (ద) బుజ్జి వెంకయ్య భూమి (ప) పోలిబండ సూరం కొండయ్య భూమి (ఉ) సోమిరెడ్డి వెంకయ్యభూమి ఈహద్దులలోని య 2-52 సెంట్లు.

డి. హో. క్రయం: రు 5000-00

అమీనా క్రయం: రు 7500-00

-ఆర్. వి రమణారెడ్డి,
అడ్వకేటు ఫర్ డి

నెల్లూరును సర్వ సౌకర్య విలసితంగా తీర్చిదిద్దుతాం- అందుకై ఓటువరం ప్రసాదించమని వేడుకొంటున్నాం!



మంచినీళ్లు, వీధిలైట్లు, సరైన రోడ్లు, పారిశుధ్యం వంటి
పౌర సౌకర్యాలు అభివృద్ధి పరిచేందుకు-
మెడికల్ కాలేజి, బైపాస్ లాంటి చిరకాల కోర్కెలు
నెరవేర్చుకొనేందుకు

నెల్లూరు మునిసిపల్ ఛేర్మన్‌గా
ఇందిరా కాంగ్రెస్ అభ్యర్థి
నిజాయితీ, నిర్భీకత, నిరుపమాన సేవాత్యాగం
మూర్తీభవించిన మనిషి.

కలవకూరు చంద్రశేఖర రెడ్డి

(K V R) కి



ఘనవిజయం చేకూర్చండి.

—నెల్లూరు టౌన్ కాంగ్రెస్ కమిటి.

మీ సేవాభాగ్యం కల్పించమని కోరుకుంటున్న మా అభ్యర్థులందరినీ గెల్పించవలసిందిగా మరీమరీ ప్రార్థిస్తున్నాం.

-: కాంగ్రెస్ అభ్యర్థులు :-

1 వ వార్డు	మల్లావు మరియదాసు
2 వ ..	షేక్ మాబూసా
3 వ ..	—
4 వ ..	నాగారపు కనకయ్య
5 వ ..	ఐంద్యం మల్లికార్జునరావు
6 వ ..	పేరూరి నరసింహులు
7 వ ..	గొర్ల వెంకటసుబ్బయ్య
8 వ ..	నిడవలపాటి సుబ్బులమ్మ
9 వ ..	కొత్వారపు రమణమ్మ
10 వ ..	పత్తి నరసింహం
11 వ ..	కాకుల సుందరరావు
12 వ ..	రాచపూటి కృష్ణప్రసాద్
13 వ ..	వల్లపురెడ్డి వెంకటకృష్ణారెడ్డి
14 వ ..	కాళహస్తి నాగయ్య
15 వ ..	నాగిరెడ్డి శ్రీనివాసులురెడ్డి
16 వ ..	పూటుహూరు లక్ష్మయ్య
17 వ ..	దిషుకుల సహన
18 వ ..	వజ్ర ధరణి
19 వ ..	కట్టా వెంకటయ్య
20 వ ..	కిలారి వెంకటస్వామి
21 వ ..	వేముంబార సుధాకరరెడ్డి
22 వ ..	మట్టిబోయిన రామయ్య
23 వ వార్డు	డాక్టర్ రాయిపాటి జోసఫ్
24 ..	పముజులేటి సుందరం
25 ..	గూడూరు భాస్కరరామిరెడ్డి
26 ..	రాచపూటి అచ్చయ్య
27 ..	పోలుబోయిన రమణయ్య
28 ..	పడి వెంకటముద్దుకృష్ణారెడ్డి
29 ..	మొహమ్మద్ బాబు
30 ..	పులిమి రత్నాకరరెడ్డి
31 ..	కలవకూరు ప్రభాకరరెడ్డి
32 ..	తోగోలు గంగాధరరెడ్డి
33 ..	మాక్త సిద్ధిరెడ్డి
34 ..	నందగిరి కాశీనాథరావు
35 ..	షేక్ షఫీ
36 ..	మహమ్మద్ జియావుద్దీన్
37 ..	వేలూరు పెంచలనరసింహం
38 ..	తిరువీధి రమణయ్య
39 ..	తిరుపాదూరు సాయిప్రసాద్
40 ..	నూరం జయాకరరెడ్డి
41 ..	దబ్బుగుంట వెంకటసుబ్బయ్య
42 ..	నవకోటి వరహారావు
43 ..	కొరస్వామి వెంకటాచలం
44 ..	తయ్యూరు కేశవ వేణుగోపాల్

Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A.P.)